సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 28-8-2017





సుజాతనగర్‌లో బోడకాకర సాగును పరిశీలిస్తున్న రేణుకాచౌదరి

- జిల్లాకు 60 వేదికలు మంజూరు
- 50 సెంట్ల భూమిలో భవనాల నిర్మాణం
- స్థల సేకరణకు అధికారుల కసరత్తు
- ఇక రైతులకు త్వరితగతిన సేవలు, సలహాలు

జిల్లాలో మొత్తం రైతులు : 1.04 లక్షలు

రెవెన్యూ గ్రామాలు : 377

సాగు చేసే భూమి : 3,29,205 ఎకరాలు

రైతుకు అండగా...



మణుగూరు:

రైతులకు సాగుకు అవసరమయ్యే వ్యవసాయ సమాచారం, పరికరాలు, సహాయం అందించడమే లక్ష్యంగా రైతు వేదికల ఏర్పాటుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఐదు వేల ఎకరాలకు ఒక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రతి కేంద్రానికి ఒక భవనం నిర్మాణానికి నిధులు కూడా కేటాయించింది. ఈ వేదికల ద్వారా రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, సమాచారం, పరికరాలు, భూసార పరీక్షలు, సబ్సిడీపై అందించే ఎరువులు, విత్తనాలు అర్హులకు అందేలా వ్యవసాయ శాఖాధికారులు కృషి చేయాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా 23 మండలాలు ఉండగా సుమారు

మిగతా 2వ పేజీలో ▶

సమస్యలను నివేదిస్తాం

- వాతావరణ కాలుష్యంతో పంటలకు ఇబ్బందే..
- ప్రజల కష్టాలను తెలుసుకునేందుకే పర్యటన
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి
- సుజాతనగర్‌లో వ్యవసాయ క్షేత్ర సందర్శన

సుజాతనగర్ : జిల్లాలో రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రేణుకాచౌదరి చెప్పారు. అడవుల పరిస్థితి, పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ పరిస్థితులను అద్యయనం చేస్తామని అన్నారు. స్టాండింగ్ కమిటీ ఎంపీల బృందం ఆదివారం సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా రేణుకాచౌదరి మాట్లాడుతూ.. తమకు అందిన ఫిర్యాదులను కేంద్ర ప్రభుత్వానికి

మిగతా 2వ పేజీలో ▶



తరగతి గదిలో విద్యార్థులు

'అభ్యసన' అంతంతే..

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

- కార్యక్రమంపై కొరవడిన పర్యవేక్షణ
- ఉన్నతాధికారులకు అందని సమగ్ర నివేదికలు
- మానిటరింగ్ అధికారుల నియామకంలో జాప్యం

కొత్తగూడెంరూరల్: సర్కారు పాఠశాలల విద్యార్థుల్లో కనీస సామర్థ్యం పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 60 రోజుల పాటు నిర్వహించే అభ్యసన కార్యక్రమాన్ని ఈనెల 1న ప్రారంభించింది. అయితే జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ప్రధానోపాధ్యాయులు దీనిపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఈ కార్యక్రమం అంతంతమాత్రంగానే సాగుతోంది. జిల్లాలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు

మిగతా 2వ పేజీలో ▶

యువతకు భరోసా



- జిల్లాకు 1790 ట్రైకార్ యూనిట్లు
- రూ.24.83 కోట్లు విడుదల
- సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ

అశ్వాపురం: గిరిజన యువత ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ట్రైకార్ రుణాలు మంజూరు చేస్తోంది. 2017-18 సంవత్సరానికి భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో జిల్లాకు రూ. 24.83 కోట్లతో 1790 యూనిట్లు అందించనుంది. వీటిని ఐటీడీఏ అధికారులు బ్యాంకుల వారీగా జిల్లాలోని 23 మండలాలకు కేటాయించారు. అర్హులైన గిరిజనులు సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని

మిగతా 2వ పేజీలో ▶

8లో మినీ FOCUS

'సహకార'మివ్వని ఆంధ్రా

పోలవరం ముంపు రైతుల రుణ చెల్లింపుల్లో తిరకాసు

...వివరాలు 11లో

రైతుకు అండగా...

▶మొదటి పేజీ తరువాయి

60 రైతు వేదికలు మంజూరయ్యాయి.

సౌకర్యాల కల్పనే ధ్యేయంగా...

రైతులకు ప్రభుత్వం అందించే ప్రతి సౌకర్యం త్వరితగతిన, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించేందుకు ప్రభుత్వం రైతు వేదికలు(భవనాలు) ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం భూసార పరీక్షలు అత్యవసరం కావడంతో వ్యవసాయ శాఖ ఈ పరీక్షలను రైతులకు తక్కువ కాలవ్యవధిలో అందించేందుకు ఈ కేంద్రాల ద్వారా సాధ్యమవుతుంది. ప్రతి 5 వేల ఎకరాలను ఒక క్లస్టర్‌గా గుర్తించి ఈ కేంద్రాలను ఎంపిక చేశారు. ఈ కేంద్రాల్లో ఆ క్లస్టర్ పరిధిలోని 5 వేల ఎకరాల రైతుల భూమి వివరాలు, స్వభావం, సాగు చేసే పంటలు, విస్తీర్ణం తదితర వివరాలను భద్రపరుస్తారు. ఆ వివరాల ఆధారంగానే రైతులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు, సదుపాయాలు, సేవలు అందుతాయి. ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన సమగ్ర సర్వే ఆధారంగా రైతులకు ఎకరానికి పెట్టుబడిగా రూ.4 వేలు అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచే ప్రక్రియ వేగంగా సాగుతోంది. అలాగే.. రైతులతో గ్రామ, మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన పథకాలకు అడ్డాలుగా రైతు కేంద్రాలను నిర్మించాలని ప్రభుత్వ ఆలోచన. వీటి ఏర్పాటు ద్వారా రైతులు వ్యవసాయ శాఖ సమాచారం, సేవలు, రుణాలు, సబ్సిడీపై వచ్చే విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాల రుణాలు తదితర పనులకు రైతు కేంద్రాల్లో(భవనాలు) సంప్రదించాల్సి ఉంటుంది. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా రైతులకు సకాలంలో సేవలందించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

జిల్లాలో 60 రైతు కేంద్రాలు..

జిల్లాలోని 23 మండలాల్లో 60 రైతు కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాలో 1.04 లక్షల మంది రైతులు ఉన్నారు. మొత్తం 377 రెవెన్యూ గ్రామాలు ఉండగా 3, 29, 205 ఎకరాల విస్తీర్ణంలో రబీ, ఖరీఫ్‌లో కలిపి సుమారు 17 రకాల పంటలను సాగు చేస్తున్నారు. ఐదు వేల ఎకరాలకు ఒకటి చొప్పున సుమారు 60 రైతు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కేంద్రం నిర్మాణానికి 50 సెంట్లు (అర ఎకరం) స్థలం అవసరమని అధికారులు గుర్తించారు. ఒక్కో రైతు వేదికకు రూ.10 నుంచి 12 లక్షల నిధులతో విశాలంగా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని క్లస్టర్‌లలో ప్రభుత్వ భూమిని గుర్తించేందుకు అధికార యంత్రాంగం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది.

ప్రతిపాదనలు పంపాం..

రైతు వేదికలకు సంబంధించి ఇప్పటికే కలెక్టరేట్‌కు ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక్కో రైతు వేదికకు అర ఎకరం భూమి అవసరమని గుర్తించాం. ఈ కేంద్రాల ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు, సదుపాయాలు త్వరితగతిన అందుతాయి. ముందుగా మండల కేంద్రాల్లో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాం.

–పోగు ప్రతాప్,
జిల్లా వ్యవసాయశాఖాధికారి

యువతకు భరోసా

▶మొదటి పేజీ తరువాయి

అధికారులు సూచించారు.

దరఖాస్తు చేయడమెలా..

మీ సేవ కేంద్రాల ద్వారా గిరిజన యువత తమ పేరుతో రూ.1.50 లక్షలకు సరిపడా ఆదాయ, కుల ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి. ఈ దరఖాస్తుకు ధ్రువీకరణ పత్రాలను జతచేసి ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలి. ఎంపీడీఓ ఆధ్వర్యంలో బ్యాంకర్లు, అధికారులు మండలాల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారుల జాబితాను ఐటీడీఏకు పంపిస్తారు. అక్కడి నుంచి ఐటీడీఏ అధికారులు ప్రభుత్వానికి పంపిస్తారు. అనంతరం లబ్ధిదారుల పేరున ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుంది.

మండలాల వారీగా మంజూరైన ట్రైకార్ యూనిట్ల వివరాలు...

మండలం	యూనిట్లు	విలువ (రూ.లక్షల్లో)
ఆళ్లపల్లి	40	55.33
అన్నపురెడ్డిపల్లి	24	32.98
అశ్వాపురం	64	89.22
అశ్వారావుపేట	106	147.10
భద్రాచలం	21	29.64
బూర్గంపాడు	60	83.44
చండ్రుగొండ	44	60.93
చర్ల	109	151.30
చుంచుపల్లి	27	37.91
దమ్మపేట	126	175.34
దుమ్ముగూడెం	148	205.97
గుండాల	60	82.80
జూలురుపాడు	79	109.51
కరకగూడెం	41	56.26
కొత్తగూడెం	22	30.60
లక్ష్మీదేవిపల్లి	70	97.18
మణుగూరు	41	56.64
ములకలపల్లి	98	135.65
పాల్వంచ	72	100.20
పినపాక	56	77.29
సుజాతనగర్	65	90.16
టేకులపల్లి	170	235.15
ఇల్లెందు	162	225.57
మణుగూరు మున్సిపాలిటీ	23	31.62
పాల్వంచ మున్సిపాలిటీ	62	85.82

సెప్టెంబర్ 15 లోపు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లాలోని 23 మండలాలకు 1790 ట్రైకార్ యూనిట్లు మంజూరయ్యాయి. గిరిజన యువత సెప్టెంబర్ 15 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని, వాటిని ఎంపీడీఓ కార్యాలయాల్లో అందజేయాలి. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి.

–కె.భీమ్‌రావు, ఐటీడీఏ ఏపీఓ

సమస్యలను నివేదిస్తాం

▶మొదటి పేజీ తరువాయి

తెలియజేస్తామని అన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు సద్వినియోగం అవుతున్నాయా.. భవిష్యత్‌లో వచ్చే సమస్యలు ఏంటి అనే విషయాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. సామాన్యుల సమస్యలైన తాగునీరు, పాల కల్తీ, ప్లాస్టిక్ వాడకంతో పాటు రైతులు ఏ పంటలు ఎక్కడ వేసుకుంటే అధిక లాభాలు వస్తాయన్న విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

అమాయక రైతులకు బేడీలా..

రాష్ట్ర ప్రభుత్వం అమాయక రైతులకు అన్యాయంగా బేడీలు వేసి, నియంతలా వ్యవహరించిందని రేణుక విమర్శించారు. బేడీలు వేసే బదులు వారికి ఏ పంటలు ఎప్పుడు వేయాలి.. ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి.. అనే అంశాలపై అవగాహన కల్పించాలని, నూతన టెక్నాలజీని ఉపయోగించేలా చూడాలని సలహా ఇచ్చారు. నూతన విత్తనాలు, ఆధునిక వ్యవసాయం ద్వారా పంటలను ఎలా సాగుచేస్తున్నారో రవి వ్యవసాయక్షేత్రం ద్వారా రైతులు గ్రహించవచ్చన్నారు. మార్కెట్‌లో అధిక ధర పలుకుతున్న బోడకాకర సాగు ద్వారా నాణ్యమైన విత్తనాలను తయారు చేయడంతో పాటు, రవి వ్యవసాయక్షేత్రంలో శిక్షణ ఇస్తామని అన్నారు. అనంతర ఆమె సింగభూపాలెం చెరువు సమీపంలో సాగు చేసిన బోడ కాకర పంటను సందర్శించారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రేణుకాచౌదరికి కొమ్ముకృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు సీహెచ్ సుఖ్‌రాంసింగ్ యాదవ్, రంగసాయి రామకృష్ణ, నాగేంద్రసింగ్, విక్రమ్ ఉసేంది, నానపటోలే, శివాజీపాటిల్, సీపీ నారాయణ్, ప్రసన్న ఆచార్య, ఈటీ మహమ్మద్ బషీర్, ఎస్ ఆర్ బాలసుబ్రమణియన్, వందన చావణ్, దద్దన్ మిశ్రా, పంకజ్ చౌదరి, ఏడీఏ కరుణశ్రీ.., జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, రవి హైబ్రిడ్ సీడ్స్ అధినేత మన్నేపల్లి రవి, నాయకులు ఆళ్ల ప్రవీణ్, పొన్నెకంటి వీరభద్రం, లకావత్ గిరిబాబు, గురజాల సీతయ్య, నవతన్, తాటికొండ కృష్ణారావు.తాళ్ళూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సుజాతనగర్‌లో పర్యటిస్తున్న రేణుక తదితరులు

కేటీపీఎస్ సందర్శన..

పాల్వంచరూరల్: పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్(కేటీపీఎస్)6వ దశను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి నేతృత్వంలోని 20 మంది పార్లమెంట్ సభ్యులు ఆదివారం రాత్రి సందర్శించారు. కర్మాగారంలో సుమారు గంటన్నర సేపు కమిటీ పర్యటించింది. ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలపై కమిటీకి వినతి పత్రాలను అందజేశారు. కమిటీలోని మొత్తం సభ్యులు కర్మాగారం లోనికి రాలేదు. కేటీపీఎస్‌లో జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి, పనీతీరు, ఎన్విరాన్‌మెంట్ గురించి జెన్‌కో అధికారులను రేణుక ప్రశ్నించారు. కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలను జెన్కో యాజమాన్యం తరుపున ప్రాజెక్టుల డైరెక్టర్ సి.రాధాకృష్ణ, ఈడీ అజయ్ వివరించారు. బూడిదనీరు కిన్నెరసానివాగులో కలవకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని రేణుకాచౌదరి తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశాభివృద్ధిలో భాగంగా తమ కమిటీ పర్యటిస్తోందని, దేశానికి అవసరమైన సాంకేతిక పద్ధతులు, వంగడాలను, వివిధ రాష్ట్రాల్లో ఉన్న నిక్షేపాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని వివరించారు. ఎంపీల బృందం వెంట జేసీ జె.రాంకిషన్ తదితరులు ఉన్నారు.

'అభ్యసన' అంతంతే..

▶మొదటి పేజీ తరువాయి

తమ పాఠశాలలో చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాప్రమాణాల నివేదికను ఉన్నతాధికారులకు ఈనెల 10వ తేదీన అందజేయాల్సి ఉంది. కానీ మానిటరింగ్ చేసే అధికారులు లేకపోవడంతో ఇప్పటివరకు ఏఒక్క ప్రధానోపాధ్యాయుడు కూడా నివేదిక అందజేయలేదు.

అభ్యసనం ఎందుకు..

3 నుంచి 9వ తరగతి వరకు గల విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం తదితర సబ్జెక్టుల్లో కనీస సామర్థ్యం పెంచేందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతిరోజు 6, 7, 8 పీరియడ్లలో అభ్యసన కార్యక్రమంపై దృష్టి సారించాల్సి ఉంది. తెలుగు, ఆంగ్లంలో ధారాళంగా చదవడం, అర్థం చేసుకోవడం, వాక్యాలతో కూడిన పేరాలు రాయడం, ఆంగ్లంలో కథలు, పాఠాలు, గేయాలు, వ్యాసాలు ధారాళంగా చదివి అర్థం చేసుకోవడం, సంభాషించడం, గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగాహారం తదితర ప్రక్రియలు చేపట్టాల్సి ఉంది. జిల్లాలోని 19 మండలాల్లో 1297 పాఠశాలల్లో 1.07 లక్షల మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం ప్రతిరోజు నిర్వహించాలి. ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిని గ్రూపులుగా విభజించి సామర్థ్యం పెంచేందుకు హెచ్‌ఎం, ఇతర ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఈనెల 1న ప్రారంభమైన అభ్యసనాభివృద్ధి కార్యక్రమం ఇప్పటివరకు జిల్లాలోని సగం పాఠశాలల్లో కూడా అమలు చేయకపోవడం గమనార్హం.

పర్యవేక్షణాధికారుల నియామకం ఏదీ ?

జిల్లాలోని 19 మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసన కార్యక్రమంపై ఆరుగురు సీనియర్ ప్రధానోపాధ్యాయులను కమిటీగా ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి మూడు మండలాల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాలి.

అభ్యసన కార్యక్రమం ప్రతిరోజు ఎలా జరుగుతోందో వీరు పరిశీలించి, ఏమైనా తప్పులుంటే సరిచేయాలి. ఈ కమిటీపై డీఈఓ పర్యవేక్షణ చేస్తారు. కానీ జిల్లాలో పర్యవేక్షణ చేసే అధికారులను ఇంకా నియమించకపోవడంతో అభ్యసన కార్యక్రమం ఆశించిన స్థాయిలో సాగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభ్యసన కార్యక్రమంలో భాగంగా ప్రతి పది రోజులకోసారి గుర్తించిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి. కానీ ఇలాంటి కార్యక్రమాలేవీ నిర్వహించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచార్యను 'సాక్షి' వివరణ కోరగా అభ్యసన కార్యక్రమం కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బ్లాస్టింగ్‌లతో విధ్వంసం

కొత్తగూడెం: జిల్లా పర్యటనకు ఆదివారం వచ్చిన పార్లమెంటరీ కమిటీకి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఇల్లెందు పట్టణంలోని 15 నుంచి 20 వార్డులు ఓపెన్‌కాస్టు బ్లాస్టింగ్ వల్ల విధ్వంసమవుతున్నాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. మణుగూరులోని గాంధీనగర్, శేషగిరినగర్, భగత్‌సింగ్‌నగర్ ప్రజలు కూడా ఓపెన్‌కాస్టు బ్లాస్టింగ్ దుమ్ము, ధూళి వలన అనారోగ్యాల పాలవుతున్నారని, రోడ్లు పాడైపోతున్నాయని వివరించారు. సింగరేణి యాజమాన్యానికి దీనిపై అనేకమార్లు విన్నవించినా పెడచెవిన పెడుతున్నారని, ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారామ్ నాయక్, నాయకులు యర్రంరాజు బెహరా, సెక్రటరీ కొండి ప్రభాకర్, పృథ్వి, రమేష్, లాల్‌సింగ్, వీరూనాయక్ తదితరులు ఉన్నారు.

ఖాకీ దుస్తులతో... బానిస బతుకులు..!

ఆ రోజు 'నీట్' రిజల్ట్సొచ్చాయి.
'అమ్మా.. బెస్ట్ ర్యాంకర్ను,
కాబోయే డాక్టర్ను..!'
పసిపిల్లలా కేరింతలు కొడుతూ..
తల్లిని గట్టిగా కౌగిలించుకుంది...
కూతురి మోములో మెరుపు..
కళ్లెంట ఆనంద భాష్పాలు.
ఆ తల్లిలో భయాందోళన,
వెన్నులో సన్నగా వణుకు...!!
ఆమె మొహంలో విషాదం..
ఆపుకుందామన్నా ఆగని కన్నీళ్లు...!!!

ఎందుకు..?!

కొత్తగూడెంక్రైం:

''మేమంతా సర్కారు సృష్టించిన కట్టు బానిసలం. బతకలేక.. చావలేక.. జీవచ్ఛవాలుగా మారిన సగటు జీవులం. మేము హోంగార్డులం'' – మీ సమస్యలేమిటంటూ అడిగిన ఒకే ఒక ప్రశ్నకు.. ఓ హోంగార్డు ఇచ్చిన సమాధానమిది. ఆయన పేరు వెంకన్న. ''ఇరవయ్యేళ్ల నుంచి గానుగెద్దుగా బతుకుతున్నాను'' అన్నాడు ఆవేదనగా. కొత్తగూడెంలో ఓ రాజకీయ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో బందోబస్తుకు వచ్చిన హోంగార్డులు వెంకన్న, రాజేశ్వరి, సుమతి (అసలు పేర్లు కాదు) తమ సమస్యలను ఇలా వివరించారు.

- మాకు జీతాలు సరిగ్గా లేవు. ఉద్యోగ భద్రత లేదు. కనీసావసరాలు తీరడం లేదు. నెలంతా డ్యూటీ చేస్తే మాకొచ్చేది 12,000 రూపాయలు. రోజుకు 400 రూపాయలు.
- భార్యాభర్త, ఇద్దరు పిల్లలున్న కుటుంబానికి నెలకు కనీసంగా ఎంత ఖర్చవుతుందో లెక్కేసుకోండి. ఇంటి అద్దె, తిండి, దుస్తులు, ఆస్పత్రి, రవాణా, చదువులు.. ఇవన్నీ ఈ జీతంతోనే సరిపెట్టుకోవాలి. సాధ్యమేనా..?
- ఒక్క రోజు డ్యూటీకి వెళ్లకపోతే ఆ రోజు జీతం రూ.400 కట్. మాకు సెలవులుండవు. ఆదివారాలుండవు. పండగలు.. పబ్బాలుండవు. పెళ్లిళ్లు.. పేరంటాలు, చావులు.. తద్దినాలు.. ఏవీ ఉండవు. వాటికి వెళితే జీతంలో కోత పడుతుంది. మాకొచ్చేది అత్తెసరు. అందులోనూ ఇలా కోత పడితే చేతికొచ్చేదేముంటుంది..?
- ఆస్పత్రికెళితే పరీక్ష ఫీజు 200. మందులు మరో 400. టెస్టులు మరో 600. అంటే, మా కుటుంబంలో ఏ ఒక్కరికైనా ఆరోగ్య సమస్య ఏర్పడి ఆస్పత్రికెళితే.. మా మూడు రోజుల జీతమంతా ఆ ఒక్క రోజులో ఖర్చయినట్టే.
- మా పిల్లల కడుపు నింపేందుకు మేం పస్తులున్న రోజులెన్నో. సినిమాలు, షికార్లు, షాపింగ్.. ఇవన్నీ అందరికీ సర్వసాధారణం, మాకు మాత్రం ఇవి 'అందని ద్రాక్ష'.
- మా పిల్లలకు మంచి చదువు చెప్పించలేకపోతున్నాం. వారు బాగా చదివి.. మంచి ర్యాంకులు తెచ్చుకున్నప్పటికీ పై చదువులకు పంపలేని ఆర్థిక దుస్థితి. మావే కాదు.. మా పిల్లల బతుకులు కూడా ఆగమాగమవుతున్నాయి.
- కానిస్టేబుళ్లు, హోంగార్డులు.. వీరంతా చేసే పని ఒక్కటే. కానిస్టేబుళ్లకు వేలకు వేల జీతాలు, అలవెన్సులు, హెల్త్ కార్డులు, బస్ పాస్, సెలవులు... అన్నీ ఉంటాయి. మాకు మాత్రం, రోజు కూలీకన్నా హీనంగా నాలుగొందలు ఇస్తారు. ఇంకేవీ ఉండవు.
- మాపై సవతి తల్లి ప్రేమ ఎందుకు? మేమంతా (కానిస్టేబుళ్లు+హోంగార్డులు) ఒక తల్లి (ప్రభుత్వం) బిడ్డలమే. కానీ, ఆ తల్లి మాకేమో ఆకుల్లో.. వారికేమో కంచాల్లో వడ్డిస్తోంది. మాకేమో పచ్చడి మెతుకులు విసిరేస్తోంది. వారికేమో పంభక్ష పరమాన్నాలు పెడుతోంది. మేం చేసుకున్న పాపమేమిటి..? వారు చేసుకున్న పుణ్యమేమిటి..?
- లేడీ హోంగార్డుల పరిస్థితి మరీ దారుణం. వారికి ప్రసూతి సెలవులుండవు. 'నెల'వారీ ఆరోగ్య సమస్యలు తెలెత్తినప్పుడు కూడా డ్యూటీకి రావాల్సిందే. గర్భవతులైనా.. బాలింతలైనా.. చంటి పిల్లల తల్లులైనా.. ఏమాత్రం కనికరం ఉండదు. డ్యూటీకొస్తేనే జీతం. లేదంటే ఆబ్సెంట్. జీతంలో కోత.
- సార్లు (వీరు వ్యక్తులు కాదు. ప్రభుత్వ ప్రతినిధులు) మాతో కష్టం చేయించుకుంటారు, మా కష్టనష్టాలను మాత్రం పట్టించుకోరు. గట్టిగా అడిగితే డిసిప్లిన్ (క్రమశిక్షణ) లేదంటారు.
- ఇంకా కొన్ని సమస్యలుంటాయి. వాటిని బయటకు చెప్పుకోలేము (స్త్రీ–పురుష భేదం లేకుండా ఆ హోంగార్డులంతా కన్నీటిపర్యంతమయ్యారు).
- తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతయని ఆశపడ్డం. ఏదీ? ఇంకా అవే బానిస బతుకులు. మేం తెలంగాణ బిడ్డలమే కదా...! ఎక్కడి నుంచో ఇక్కడికి రాలేదు కదా...? మా కష్టాలు, కన్నీళ్లు సర్కారుకు కనపడవా...? మా వ్యథను వినేదెవరు? మా కన్నీటిని తుడిచేదెవరు? మా బానిస బతుకులకు విముక్తి ఎప్పుడు?
- హోంగార్డులు గతంలో ఆందోళనకు దిగినప్పుడు.. ''హోం గార్డులను రెగ్యులరైజ్ చేయబోతున్నాం. ఇక ముందు హోంగార్డు వ్యవస్థే ఉండదు'' అని అసెంబ్లీలో సీఎం సారు స్పష్టంగా చెప్పారు. మేం కోరుకునేది కూడా అదే. అది నెరవేరేదెన్నడు..?
- మేం కోరేది ఒక్కటంటే ఒక్కటే.. మమ్మల్నందరినీ రెగ్యులరైజ్ చేయాలి. ఈ వెట్టి చాకిరీకి స్వస్తి చెప్పాలి. తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటి ఈ కొలువుల (హోంగార్డ్) వ్యవస్థను రద్దు చేయాలి.

వారి కడుపు మండుతోంది..
వారి గుండె రగులుతోంది..
వారి గొంతు పెగులుతోంది..
వారి పిడికిలి బిగుసుకుంటోంది..

ఖాకీ దుస్తులు.. కాళ్లకు బూట్లు.. చేతిలో లాఠీ.. నెత్తిపై టోపీ.. 'పోలీసు' ఉద్యోగం..!
ఆ ఖాకీ దుస్తుల వెనుకనున్న గుండెపై కనిపించని గాయాలెన్నెన్నో..
ఆ నల్ల బూట్ల కింద దీనంగా, హీనంగా నలుగుతున్న బతుకులెన్నెన్నో..
లాఠీని విలాసంగా తిప్పిన ఆ చేతులు తుడిచిన కన్నీటి ధారలు మరెన్నో..
ఠీవిగా కనిపిస్తున్న ఆ టోపీ కింద వేడెక్కిన, పిచ్చెక్కిన బుర్రలు ఎన్నో ఎన్నెన్నో..
వారివి 'పోలీసు' కొలువులు..!
వారివి బానిస బతుకులు..!!
వారంతా హోంగార్డులు..!!!



ప్రతీకాత్మక చిత్రం

ఎందుకంటే..!

''బిడ్డా.. డాక్టర్ చదువు చదివించలేని నిరుపేద తల్లి కడుపున పుట్టావు. ఏ పెద్దింటి ఇంట బిడ్డగానో పుట్టుంటే.. నీ 'డాక్టర్' కల సాకారమయ్యేది. నీకు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటొచ్చినా బోల్డంత ఖర్చుంటుంది. ఎక్కడి నుంచి తెచ్చేది..? ఎలా తెచ్చేది..? నా వేదన.. రోదన.. కష్టాలు.. కన్నీళ్లు.. బాధ.. వ్యథ.. అన్నిటినీ ఇన్నాళ్లూ ఈ ఖాకీ దుస్తుల కింద దాచేశాను. తెలిస్తే నువ్వు తట్టుకోలేవేమోనని, సరిగ్గా చదవలేవేమోనని. నీ 'డాక్టర్' కల.. కలగానే మిగులుతుందని, కల్లగా మారుతుందని నీకెలా చెప్పేది..? చెప్పకుండా ఎలా దాచేది..? ఈ బాధ భరించేదెలా..? ఈ వేదన తీరేదెలా..? ఈ రోదన ఆగేదెలా...?''

హోమ్‌గార్డుగా పనిచేస్తున్న ఆ తల్లి అంతరాత్మ.. మౌనంగా, మూగగా రోదిస్తోంది.

కంగ్రాట్స్.. నువ్వు తల్లివి కాబోతున్నావ్!
డాక్టరమ్మ చెప్పిన వార్తతో
ఆ దంపతులు సంబరపడ్డారు.
అతడు ఆనందం పట్టలేక..
భార్యను దగ్గరకు తీసుకోబోయాడు...
ఆమె సిగ్గుపడుతూ తలొంచుకుంది..
డాక్టరమ్మ ముసిముసిగా నవ్వింది.
"బాగా తినాలమ్మాయ్.. నీ కోసం కాదు..
నీ బిడ్డ కోసం.." - డాక్టరమ్మ సలహా!!
సరేనన్నట్టుగా తలూపింది. ఆమెలోని
ఆనందం.. అంతలోనే ఆవిరైంది..!!

ఎందుకు..?!

ఎందుకంటే..!

''నేను తల్లిని కాబోతున్నానన్న వార్త.. నన్ను ఎంతగా సంతోషపరిచిందో, అంతకంటే ఎక్కువగా భయపెట్టింది! బహుశా, (నాలాంటి వారికి కాకుండా) మరెవరికి కూడా ఇలాంటి విచిత్ర పరిస్థితి ఎదురవదేమో!! నేను, మా ఆయన ఏ ఒక్క రోజు కూడా వేళకు తిన్నది లేదు.. తాగింది లేదు. ఇంటి నుంచి బయల్దేరి డ్యూటీకి వెళితే.. తిరిగి ఎప్పుడొస్తామో తెలీదు. ఆ రోజు తింటామో, పస్తులుంటామో తెలీదు. జ్వరమొచ్చినా, లేవలేకున్నా వెళ్లాల్సిందే. వెళ్లకపోతే జీతం కట్. నేను కడుపు నిండా తింటేనా నా బిడ్డ (పిండం/గర్భస్థ శిశువు) ఎదుగుతుంది. నేను విశ్రాంతి తీసుకుంటేనే నా బిడ్డ బాగుంటుంది. లేకపోతే..? అమ్మో.. ఆ ఊహ నన్ను భయపెడుతోంది. దేవుడా..! మాకు మంచి రోజులెప్పుడు..?''

ఇది, ఓ మహిళా హోంగార్డు మనోవేదన.

రేషన్ బియ్యం పట్టివేత


బూర్గంపాడు(పినపాక): ఆరుక్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. సారపాక ప్రధాన కూడలిలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ ఉదయ్‌కిరణ్, అటుగా వచ్చిన ఆటోను తనిఖీ చేశారు. అందులో ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం బస్తాలు ఉన్నాయి. వీటిని మల్లెలమడుగు నుంచి భద్రాచలం తరలిస్తున్నారు. రవాణాదారులైన ఘంటా ఉప్పలయ్య, కడియం సర్వేశ్వరరావును అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు.

ఐదుగురిపై వరకట్న వేధింపుల కేసు

దమ్మపేట(అశ్వారావుపేట): అదనపు వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ వివాహిత చేసిన ఫిర్యాదుతో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ జలకం ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాలు..

గణేష్‌పాడుకు చెందిన అనూషకు, కృష్ణా జిల్లా గంపలగూడెం మండలం సొబ్బాలకు చెందిన కంభంపాటి శివనాగరాజుతో 2015లో వివాహమైంది. వివాహ సమయంలో కట్నకానుకల కింద అనూష తల్లిదండ్రులు సుమారు రూ.21 లక్షలు ముట్టజెప్పారు. ఐదు నెలల గర్భవతయిన అనూషను అదనపు కట్నం కోసం వేధించి, పుట్టింటికి పంపించేశారు. ఆమె ఆడ పిల్లకు జన్మనిచ్చింది. ఆ పసికందుతో మెట్టినింటికి వెళ్లిన ఆమెను భర్త, అత్తమామలు లోనికి రానివ్వలేదు. అదనపు కట్నం తీసుకొస్తేనే ఇంట్లోకి రానిస్తామన్నారు. అనూష రోదిస్తూ తన పుట్టింటికి వెళ్లింది. ఆమె ఫిర్యాదుతో భర్త శివనాగరాజుతోపాటు అత్తమామలు, ఆడబిడ్డ, ఆమె భర్తపై ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు.

భూస్వాములు, వ్యాపారులకు మావోయిస్టుల హెచ్చరికలు



మావోయిస్టుల వాల్ పోస్టర్లు

చర్ల: మండల కేంద్రమైన చర్లలో ఆదివారం తెల్లవారుజామున మావోయిస్టు పార్టీ పేరిట వాల్ పోస్టర్లు కనిపించాయి. స్థానిక విద్యావనరుల కేంద్రం (ఎంఈఓ కార్యాలయం) గోడలపై ఇవి అంటించి ఉన్నాయి. మావోయిస్టు పార్టీ చర్ల–శబరి ఏరియా కమిటీల పేరుతో ఉన్న ఈ వాల్ పోస్టర్లలో ఇలా ఉంది.

'టీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులతోపాటు సీపీఐకి చెందిన ఇద్దరు ముఖ్య నాయకులు.. కోరెగడ్డ భూములను హస్తగతం చేసుకున్న భూస్వాములు... దళిత, గిరిజన మహిళలపై అరాచకాలు సృష్టిస్తున్న వారు.. అక్రమ వడ్డీ వ్యాపారులు.. తమ పద్ధతి మార్చుకోవాలి. లేకుంటే వారికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదు. హరిత హారాన్ని వ్యతిరేకించండి–పోడు భూములను కాపాడండి. పేద ప్రజలను ప్రశ్నించే గొంతుని నిర్బంధించే దగుల్బాజీ రాజకీయ నాయకులైన దొంగలకు రక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేస్తున్న నూతన పోలీస్ స్టేషన్ల నిర్మాణాలను నిలిపివేయించే బాధ్యతను స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులు తీసుకోవాలి, లేకుంటే వారిపై మావోయిస్టు పార్టీ తగిన చర్యలు తీసుకుంటుంది. అమాయక ఆదివాసీల అక్రమ అరెస్టులను ఖండించండి. భూస్వాములు హస్తగతం చేసుకున్న కోరెగడ్డ భూములను ప్రజలకు అప్పగించాలి. దున్నే వాడిదే భూమి. నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి. అంగబలం, అర్థబలం, మందబలం ఉందన్న అహకారంతో దళిత, గిరిజన మహిళలపై ఒక కుటుంబం అరాచకాలు సాగిస్తున్నది. వారు తీరును మార్చుకోకపోతే ప్రజాకోర్టులో హాజరుకాక తప్పదు. ఇదే రీతిగ వ్యవహరిస్తున్న చర్లకు చెందిన మరొకరికి కూడా ఈ హెచ్చరిక వర్తిస్తుంది. కోరెగడ్డ భూముల వ్యవహారంలో కొత్తపల్లి గ్రామస్తులను ఇద్దరు సీపీఐ నాయకులు బెదిరించి, పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. వారు ఆ డబ్బును వెంటనే తిరిగి ఇచ్చేయాలి. ఆ ఇద్దరు నాయకులలో ఒకరికి ఇదే చివరి వార్నింగ్. అక్రమ వడ్డీ వ్యాపారులు తమ వ్యాపారాన్ని వెంటనే మానుకోవాలి. దండుపేట గ్రామస్తులు రహదారి ప్రక్కన నిర్మించుకొన్న ఇళ్లు, భూముల జోలికి వస్తే పార్టీ చర్యలు తీసుకుంటుంది'' అని అందులో ఉంది. వీటిని పోలీసులు తొలగించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

290.84/225.60°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00	నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30	నంద్యాల జడ్జిమెంట్
మ.12.00	నంద్యాల జడ్జిమెంట్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	పండగ వేళ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసియత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు, రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



భద్రాద్రి సమాచారం


తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శనివారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	--	--
పెసలు	4,600	3,000
కందులు	4,350	3,800
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	--	--
ఎండుమిర్చి	--	--
మిర్చి తాలు	--	--
పత్తి	5,000	3,800

–ఖమ్మం, వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	133	156

పాడి-పంట

అన్నదాతలూ.. జర జాగ్రత్త

- పురుగుమందులు పిచికారీలో జాగ్రత్తలు పాటించాలి
- పిచికారీ విధానంపై అవగాహన కరువు
- నిర్లక్ష్యం మూలంగా తీవ్ర నష్టం

మణుగూరు : వ్యయసాయ రంగంలో అధిక దిగుబడి సాధించాలనే తపనతో అన్నదాతలు తీసుకునే నిర్ణయాలు, చేసే పనులు అప్పుడప్పుడు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. పంటను చీడ పీడల నుంచి కాపాడుకునేందుకు రైతులు క్రిమి సంహారక మందులను వాడటం వ్యవసాయ విధానంలో ప్రధానంగా మారింది. సాగులో సుమారు 30 శాతం వివిధ రకాల చీడ పీడలకు గురవుతోంది. పంటను రక్షించుకునే ప్రయత్నంలో రైతులు కనీస జాగ్రత్తలు పాటించకుండా పురుగుమందు పిచికారీ చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారు. బూర్గంపాడు మండలం ఉడ్‌యార్డ్ గ్రామానికి చెందిన కొరెం తిరుపతయ్య అనే రైతు ఇటీవల ఇలాగే అస్వస్థతకు గుర్రై మృతి చెందగా, పలు గ్రామాలకు చెందిన 15 మంది రైతులు అనారోగ్యం పాలయ్యారు. పురుగుమందు పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలిలా..

రైతులు ఇష్టం వచ్చినట్టుగా పురుగుమందులు పిచికారీ చేయడంతో పంట దిగుబడిలో క్రిమిసంహారక మందుల అవశేషాలు ఉంటాయి. వారికి సరైన అవగాహన లేకపోవడంతో ఫెర్టిలైజర్ వ్యాపారుల మాటలు విని రోజుకో రకం కంపెనీల మందులు వేస్తున్నారు. పురుగుమందు రసాయనాల ప్రభావం, ఘాటు మూలంగా రైతులు అనారోగ్యం పాలవుతున్నారు. అలా కాకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, ఉత్తమ రైతుల సూచనలు, సలహాలు పాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండవు.

- పంటను రైతులు ప్రతి రెండు రోజులకొకసారి క్షుణ్ణంగా పరిశీలించాలి
- ఆ సమయంలో పంటకు పట్టిన పురుగులను గుర్తించాలి.
- పురుగుల నివారణకు అవసరమైన మందును ఎంపిక చేసుకోవాలి. ఎంత మొత్తం పిచికారి చేయాలి. ఎన్ని రోజులకు ఒకసారి పిచికారీ చేయాలో తెలుసుకోవాలి.
- చుట్టుపక్కల రైతుల అభిప్రాయాలను పట్టించుకోవడం తప్పు. ఎందుకంటే పక్క పొలాలకు పట్టిన పురుగు శాతం మూలంగా రైతులు అందరూ ఒకే మందును పిచికారీ చేస్తే పంటకు లాభం కంటే నష్టమే ఎక్కువ.
- వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తలు, ఉత్తమ రైతుల సలహాలు మాత్రమే తీసుకోవాలి.

పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

- రైతులు పురుగుమందులు పిచికారీ చేసేప్పుడు కనీస జాగ్రత్తలు పాటిస్తే అనారోగ్య సమస్యలు రావు. వదులుగా ఉండే వస్త్రాలు ధరించాలి. చేతికి గ్లౌజులు వేసుకోవాలి. కళ్లజోడు పెట్టుకోవాలి.
- పిచికారీ చేసే వ్యక్తి ధూమపానం చేయకూడదు. పాన్ పరాగ్, గుట్కాలు నమలవద్దు.(ధూమపానం ద్వారా పిచికారి చేసే సమయంలో శ్వాస తీసుకునే క్రమంలో పురుగుమందు వ్యక్తి శరీరంలోకి ప్రవేశిస్తుంది. మనిషి నాడీ, శ్వాస వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది)
- పిచికారీ సమయంలో గాలి ఏవైపు వీస్తుందో గమనించాలి.
- పిచికారీ చేసే స్ప్రేయర్‌కు లీకేజీలు లేకుండా చూసుకోవాలి.
- పిచికారీ పూర్తికాగానే తలస్నానం చేయాలి.
- శరీరానికి గాయాలు ఉంటే వాటిపై ప్లాస్టర్ వేసుకోవాలి.
- మందు పిచికారి సమయంలో అస్వస్థతకు గురైతే వాంతులు, దగ్గు, రావడంతో పాటు శరీరం అంతా చెమటలు పడతాయి. వెంటనే గమనించాలి.

అవసరం మేరకే వాడాలి

అవసరం మేరకే పురుగుమందు పిచికారీ చేయాలి. చాలామంది రైతులకు అవసరం ఉన్నా లేకపోయినా పురుగుమందులు వాడటం అలవాటుగా మారింది. ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే పురుగుమందు పిచికారి చేయాలి. అవసరమైన మోతాదులోనే మందు వేస్తే అధిక దిగుబడి వస్తుంది.
– సుధాకర్‌రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు



ఎటువంటి రక్షణ కవచాలూ లేకుండా పురుగుమందు పిచికారీ చేస్తున్న రైతు (ఫైల్)

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

కొత్తగూడెం అర్బన్	9949702944
కొత్తగూడెం రూరల్	7032022883
కొత్తగూడెం టౌన్	8008091951
కొత్తగూడెం క్రైం	9177437663
రుద్రంపూర్	9866929851
లక్ష్మీదేవిపల్లి	8886535108
పాల్వంచ	9885250231
పాల్వంచ రూరల్	9908224897

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | ఆగస్టు | 28 | 2017

మన కొత్తగూడెం



పాల్వంచ మండలం పాండురంగపురం 7వ వార్డులో మట్టి రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షం పడినప్పుడుల్లా మట్టి కొట్టుకపోయి గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో వాహనాలు వెళ్లలేక, పాదాచారులు నడవడానికి వీలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

–రాజా, పాండురంగపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

గణపతి బప్పా మోరియా



కొత్తగూడెంటౌన్: రామవరంలో పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పులిగీత



పాల్వంచరూరల్: అంబేడ్కర్ సెంటర్‌లో పూజలు చేస్తున్న ఎంపీ పొంగులేటి

నవరాత్రి ఉత్సవాలు ఆదివారానికి మూడోరోజుకు చేరుకున్నాయి. గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రసాదాలను పంపిణీ చేశారు. పాల్వంచ పట్టణంలో వినాయక మండపాలను ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించగా.. కేటీపీఎస్ 7వ దశలో పవర్ మెక్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

–పాల్వంచ/పాల్వంచరూరల్/ కొత్తగూడెంటౌన్



పాల్వంచ: కేటీపీఎస్‌లో నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం



పాల్వంచరూరల్: జగన్నాథపురంలో..

న్యూస్‌బాక్స్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కొత్తగూడెంటౌన్:

యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని చుంచుపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీగోవింద్ అన్నారు. ఆదివారం పతంజలి యోగా సమితి అల్ ఇండియా యోగా కల్చరల్ ఫెడరేషన్(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో యోగా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సంధ్య, హుస్సేన్, వి.రామారావు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

జూలూరుపాడు: విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సంఘం మండల అధ్యక్షుడు తిప్పర్తి శివ డిమాండ్ చేశారు. ఆదివారం జూలూరుపాడులోని సిద్దార్థ స్కూల్ ఆవరణలో విశ్వబ్రాహ్మణుల సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షుడు సున్నం పిచ్చాచారి, వీరభద్రాచారి, పుసాల శ్రీనివాసాచారి, సున్నం శేఖరా చారి, యలబాక వెంకటేశ్వర్లు, సున్నం ప్రసాద్, మహదేవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కొత్తగూడెంరూరల్: 2004 తర్వాత నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు ఎస్‌పూర్ణచందర్‌రావు డిమాండ్ చేశారు.
పాత కొత్తగూడెం పాఠశాలలో జరిగిన యూఎస్‌పీసీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జపాన్ రావు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, కృష్ణ, రామచారి,పి సత్యనారాయణ పాల్గొన్నారు.

'లంబాడీలకు అన్ని విధాలా సహకరిస్తా'

కొత్తగూడెంఅర్బన్: లంబాడీలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తానని సేవాలాల్ సేన జిల్లా న్యాయ సలహాదారులు న్యాయవాది యోగినాయక్ అన్నారు. తన ఎన్నికకు సహకరించిన సేవాలాల్ సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రేమ్‌చంద్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు హుస్సేన్‌నాయక్, జిల్లా నాయకులు లావుడ్యి ప్రసాద్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యర్థాలను తొలగించాలని ధర్నా



దమ్మపేట రోడ్డుపై ధర్నా చేస్తున్న టీడీపీ, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు

పాల్వంచ: దమ్మపేట రోడ్‌లో గల శివాలయం సమీపంలో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించాలని డిమాండ్ చేస్తు టీడీపీ, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దమ్మపేట రోడ్‌పై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ సిబ్బంది పట్టణంలో పేరుకు పోయిన చెత్తను రోజువారిగా తీసుకొచ్చి ఇక్కడ డంపింగ్ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం చెత్త రోడ్డు పైకి చేరిందన్నారు. అంతేగాక పశువుల వ్యర్థాలను కూడా ఇక్కడే పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా డంపింగ్‌యార్డును రోడ్డు పక్కన కాకుండా పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పట్టణ ఎస్ఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి వద్దకు చేరుకుని ధర్నాను విరమింపజేశారు. ఆందోళనలో టీడీపీ నాయకులు కనగాల అనంతరాములు, సాంబశివరావు, నంబూరి వెంకటేశ్వరరావు, లగడపాటి రామారావు, ఆదాం, పూర్ణచందర్‌రావు, కాల్వ ప్రకాష్, కడియాల సాంబశివరావు పాల్గొన్నారు.

రామయ్యకు వైభవంగా స్వర్ణ పుష్పార్చన




వేడుకలో పాల్గొన్న భక్తులు, (ఇన్‌సెట్) స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం స్వర్ణ పుష్పార్చనను అర్చకులు వైభవంగా నిర్వహించారు. ప్రతి ఆదివారం శ్రీశ్రీశ్రీ చిన జీయర్ స్వామి వారు భద్రాద్రి రామయ్యకు సమర్పించిన 108 స్వర్ణ పుష్పాలతో అర్చన నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా స్వామి వారి పాదాల చెంత ఒకొక్క స్వర్ణ పుష్పాన్ని ఉంచి అర్చన చేశారు. అనంతరం నిత్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచి గర్భగుడిలో స్వామి వారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. స్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజల అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో ఆలయ ప్రాకార మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అక్కడ స్వామి వారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజ లు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవేత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు స్వామి ప్రసాదాలు అందించారు.

రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు



స్వామి వారి సన్నిధిలో ఎంపీ రంగసాయి రామకృష్ణ తదితరులు



ఆలయంలో వికలాంగుల కమిటీ చైర్మన్ వాసుదేవరెడ్డి

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు రంగసాయి రామకృష్ణ, ఎస్ఆర్ బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ కమిటీ చైర్మన్ కె.వాసుదేవరెడ్డి, వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎ.రమేష్ కుటుంబసమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు.

వారికి ఆలయాధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. గర్భగుడిలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆల య ప్రాంగణంలోని లక్ష్మీ తాయారమ్మ, అభయాంజనేయ స్వామి ఉపాలయాలను కూడా దర్శించుకుని పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు స్వామి వారి ప్రసాదాలను అందించారు. జగిత్యాలకు చెందిన అకినెపెద్ది పురుషోత్తంరావు, తాను గానం చేసిన భక్త రామదాసు కీర్తనల సీడీకి ఆదివారం ఆలయంలో పూజలు నిర్వహించారు. దానిని ఈఓ తన చాంబర్‌లో ఆవిష్కరించారు.

రోడ్డు ప్రమాదంలో యువ రైతు మృతి



ప్రమాద స్థలంలో తాటి రాజబాబు

గుండాల(పినపాక): ఇల్లందు నుంచి గుండాలకు ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంటికి వెళుతున్న ఓ యువ రైతు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మండల కేంద్రమైన ములకలపల్లికి చెందిన యువ రైతు తాటి రాజబాబు(34), తన మిత్రుడితో కలిసి ద్విచక్ర వాహనంపై గుండాల మండలం బాటన్న నగర్‌లోని బంధువు ఇంటికి ఆదివారం వెళ్లాడు. అక్కడ బంధువులు లేరు. వారు పొలం పనులకు వెళ్లారు. మిత్రుడిని ఆ ఇంటి వద్దనే ఉండమని చెప్పి, తానొక్కడే బంధువుల కోసం వారి పొలం వద్దకు బయల్దేరాడు. బాటన్న నగర్ గ్రామ సమీపంలో ఇతడి వాహనం అదుపుతప్పి, రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 సిబ్బంది వచ్చి ఇల్లందు ఆస్పత్రికి తరలించారు. అతడు అక్కడే మృతిచెందాడు. ఇతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

రామా.. కనవేమిరా..!

- పర్ణశాలపై పట్టింపేదీ..?
- సీతాకుటీరంలో విరిగిన విగ్రహాలు
- పనిచేయని సీసీ కెమెరాలు
- ఆలయ ప్రాంగణమంతా అపరిశుభ్రత



ప్రాంగణంలో చిత్తడిగా ఉన్న దృశ్యం

పర్ణశాల(భద్రాచలం): చారిత్రాక ఆనవాళ్లకు నిలయమైన పర్ణశాల అభివృద్ధికి నోచుకోవటం లేదు. భద్రాద్రి ఆలయాధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక్కడి రాములవారి కుటీరానికి ఘన చరిత్ర ఉంది. రాముల వారు వనవాసం చివరి రెండేళ్లు ఇక్కడే కుటీరంలో నివసించారు. ఇక్కడున్న సీతమ్మ. రామలక్ష్మణులు, రావణాసురుడి విగ్రహాలు విరిగిపోయాయి. రాముడి విల్లు, లక్ష్మణుడి బాణం కూడా విరిగాయి. సీతమ్మ పాదం, రావణాసురుడి చేయి పెచ్చులూడాయి. సీతాకుటీరంలోని ప్రాంగణమంతా ఎత్తు పల్లాలుగా ఉంది. ఆలయంలో రెండు సీసీ కెమెరాలు కొన్ని నెలలుగా పనిచేయడం లేదు. ఆలయం ముందున్న భక్త రామదాసు స్థూపం వద్ద టైల్స్ కుంగి గుంతలు ఏర్పడ్డాయి. ఆలయ దక్షిణ ద్వారం ముందున్న పార్కింగ్ స్థలమంతా వర్షపు నీటితో బురదగా మారింది. ఆలయ అధికారులు ఎప్పటికి స్పందిస్తారో, పరిస్థితిని ఎన్నటికి చక్కదిద్దుతారోనని భక్తులు, పర్యాటకులు ఎదురుచూస్తున్నారు.

సత్వర పరిష్కారమెలా?

హైకోర్టు సర్క్యులర్‌పై న్యాయవాదుల అసహనం

కొత్తగూడెంలీగల్: న్యాయమూర్తులు, సిబ్బంది కొరతతో ఇబ్బంది పడుతున్న న్యాయవాదులకు హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్ గుదిబండలా మారింది. ఎంతో కాలంగా కింది స్థాయి కోర్టుల్లో అపరిష్కృతంగా ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ప్రధానంగా 2012లోపు ఉన్న కేసులు మొత్తం కూడా మరో ఆరునెలల్లో పరిష్కరించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు న్యాయమూర్తులకు ఎలా ఉన్నా.. తమను మాత్రం తీవ్ర వత్తిడికి గురి చేస్తుందని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క న్యాయమూర్తులు, సిబ్బంది కొరత పట్టి పీడిస్తుంటే కేసుల పరిష్కారం ఎలా సాధ్యం అని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆందోళన బాట పట్టాలని కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, భద్రాచలం బార్ అసోసియేషన్లు నిర్ణయం తీసుకున్నాయి.



బార్ అసోసియేషన్ సమావేశానికి హాజరైన న్యాయవాదులు(ఫైల్)

ఖాళీలను భర్తీ చేయాలి



దేశంలోనే కాదు హైకోర్టు, జిల్లాలోని కోర్టుల్లో న్యాయమూర్తులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. అందువల్లే చాలా కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. ఖాళీలను భర్తీ చేయకుండా కేసులను సత్వరమే పరిష్కరించమంటే ఎలా చేయాలి.

అనుబ్రోలు రాంప్రసాద్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

అసాధ్యం



సత్వర కేసుల పరిష్కారం అనేది మంచిదే. కాని ఇప్పుడున్న పరిస్థితిల్లో అది సాధ్యం కాదు. సుప్రీంకోర్టు సర్క్యులర్ మూలంగా కేసుల పరిష్కారం సమయంలో అన్యాయం జరిగే అవకాశం ఉంది.

రామకోటయ్య, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

హడావుడిగా విచారణ



కేసుల సత్వర పరిష్కారం పేరుతో హడావుడితో విచారణ జరిగే అవకాశం ఉంటుంది. అన్ని కేసులకు వెంటనే పరిష్కారం లభించడం కష్టం.. న్యాయ మూర్తులకు ఈ విషయం తెలిసి కూడా సర్క్యులర్ జారీ చేయడం దారుణం.

వసంతరావు, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

ఆందోళన తప్పదు



ఏది ఏమైనా హైకోర్టు సర్క్యులర్ న్యాయవాద వృత్తికి ఇబ్బందికరం. దీనికి వ్యతిరేకంగా న్యాయవాద సంఘాల నేతృత్వంలో ఇప్పటికే పలు ఆందోళనలు చేశాం. భవిష్యత్‌లోనూ చేస్తాం.

శ్రీనివాసరావు, ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

యాదవులకు జిల్లాకో ఎమ్మెల్యే సీటు కేటాయించాలి

గొర్రెల పెంపకదారుల సహకార సంఘం ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు

పాల్వంచరూరల్: రాష్ట్రంలో అధికశాతం ఉన్న యాదవులకు రానున్న ఎన్నికల్లో జిల్లాకో ఎమ్మెల్యే సీటును కేటాయించాలని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు మేకల మల్లిబాబు అన్నారు. మండల పరిధిలోని పెద్దమ్మగుడి సన్నిధిలో ఆదివారం అఖిలభారత యాదవుల మహాసభ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు పరమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యాదవులు రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలన్నారు. యాదవ సమాజానికి అసెంబ్లీలో కేటాయించాలని జాతీయస్థాయి నేతలు ఇటీవల సీఎం దృష్టికి తీసుకెళ్లిన్లు తెలిపారు. సీఎం కేసీఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఉమ్మడిజిల్లాలో సీఫామ్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగయువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మృతిచెందిన గొర్రెలు, గొర్రెలకాపర్లకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సమావేశంలో రాష్ట్రనాయకులు మచ్చా శ్రీనివాసరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, ఎర్రగడ్డ లక్ష్మయ్య, నరిగె రామకృష్ణ, నాయకులు నాగసీతారాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు యాకయ్య, కేటీపీఎస్ కార్మిక సంఘం నాయకులు గొర్రె వేణుగోపాల్, సొసైటీ డైరెక్టర్ ఆడేపు చిన్నవెంకటనారాయణ పాల్గొన్నారు.



చిన్నారుల పోలీస్‌స్టేషన్

బూర్గంపాడు: సారపాకలోని భద్రాచలం పబ్లిక్ స్కూల్‌లో పీపీ–2 చదువుతున్న చిన్నారులకు పోలీస్‌స్టేషన్‌పై అవగాహన కోసం డెమో నిర్వహించారు. ఇందులో పిల్లలే పోలీసులు, బాధితుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

ముస్లిం వ్యక్తిగత చట్టాన్ని సవరించొద్దు

జమాతే ఇస్లామిక్ హిందూ రాష్ట్ర అధ్యక్షుడు హమీద్ మహ్మద్‌ఖాన్



మాట్లాడుతున్న మహ్మద్‌ఖాన్

కొత్తగూడెంఅర్బన్: ముస్లిం వ్యక్తిగత చట్టాన్ని సవరించొద్దని జమాతే ఇస్లామిక్ హిందూ తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రల అధ్యక్షుడు హమీద్ మహ్మద్‌ఖాన్ డిమాండ్ చేశారు. ఆదివారం పోస్టాఫీసు సెంటర్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా త్రిబుల్ తలాక్ విషయంలో కేంద్ర ప్రభుత్వ జ్యోకం చేసుకోవద్దన్నారు. ముస్లిం పర్సనల్ లా భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉందన్నారు. సమావేశంలో జమాతే ఇస్లామిక్ హిందూ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్, పట్టణ అధ్యక్షుడు గాజి సలాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ పద్మకు 'ఇంటర్నేషనల్ మదర్‌థెరిస్సా' అవార్డు

కొత్తగూడెంరూరల్:

జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ కొల్లుపద్మకు ఇంటర్నేషనల్ మధర్‌థెరిస్సా అవార్డును ఆదివారం తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అందజేశారు. హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు యూనివర్సిటీలో హెల్త్ కెర్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో ఈ అవార్డును అందచేశారు. సామాజిక సేవతోపాటు, హరితహారం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, మొక్కలు నాటినందుకుగాను ఇంటర్నేషనల్ మదర్‌థెరిస్సా అవార్డును పద్మకు లభించింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, హెల్త్‌కెర్ చైర్మన్ రాయరావు, సత్యభామ, అధ్యక్షుడు సునితారామెహన్‌రెడ్డి పాల్గొన్నారు.



కొల్లుపద్మకు అవార్డు అందజేస్తున్న రోశయ్య

జేఏసీటీఓ జిల్లా కమిటీ ఎన్నిక

కొత్తగూడెంరూరల్: జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజషన్ జిల్లా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఏటీఏటీఎస్, ఎస్‌టీయూటీఎస్, టీఎస్‌టీటీఎఫ్, టీఎస్‌టీడబ్ల్యూటీయూ, టీఆర్‌టీయూ సంఘాలు ఆధ్వర్యంలో జేఏసీ సమావేశం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంగ్రౌండ్‌లో జరిగింది. కన్వీనర్‌గా బిజ్జా శ్రీనివాస్ (ఏటీఏ), కో కన్వీనర్‌గా రత్నా (ఎస్‌టీయూటీఎస్), బి.బిక్కులాల్ (టీఎస్‌టీటీఎఫ్), ఐ.వీరన్ననాయక్ (టీఎస్‌టీడబ్ల్యూటీయూ), టి.కమల (టీఆర్‌టీయూ)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కన్వీనర్ బిజ్జా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సోమవారం సీపీఎస్‌ను రద్దు చేయాలని స్థానిక పోస్టాఫీస్ సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తామన్నారు. ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరుకావాలని తెలియజేశారు. అనంతరం సీపీఎస్ రద్దు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన కరప్రతం విడుదల చేశారు కార్యక్రమంలో శంకర్‌నాయక్, చందర్, సుధాకర్, రవి, రాములు, శంకర్, జోగయ్య, అంజి, డాంగ్యే, సక్రు తదితరులు ఉన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న జేఏసీ నాయకులు

టీబీజీకేఎస్‌ను ఎన్నికల్లో ఓడించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు

సూపర్‌బజార్ (కొత్తగూడెం): సింగరేణి సంస్థలో నాలుగు సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా పనిచేసి కార్మిక హక్కులను యాజమాన్యానికి తాకట్టుపెట్టిన సర్కార్ సంఘమైన టీబీజీకేఎస్‌కు ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాలుగేళ్లలో టీబీజీకేఎస్ కార్మికులకు చేసిందేమీ లేదని విమర్శించారు. కోల్‌బెల్ట్ ప్రాంతాలకు పూర్వవైభవం రావాలంటే రాబోయే ఎన్నికల్లో ఏఐటీయూసీకి పట్టం కట్టాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధనవంతులు, కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ కార్మికవర్గాన్ని అబాసుపాలు చేస్తున్నాయని విమర్శించారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు పోటు ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా ప్రసంగించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరాటి ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ, టీఎస్‌ఆర్‌టీసీ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల భాస్కర్, బందెల నర్సయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రత్నాకర్

సాక్షి ప్రత్యేకం

సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

- 1,2 దశల ద్వారా హైదరాబాద్‌కు : 2.96
- 3,4 దశల ద్వారా హైదరాబాద్‌కు : 04
- ఘణపూర్ ఆయకట్టుకు : 4.06
- నిజాంసాగర్ ప్రాజెక్టుకు : 8.35
- ప్రాజెక్టు సామర్థ్యం : 29.91

'సింగూరు' సంక్షిప్తంగా..

- ఆయకట్టు : 40 వేల ఎకరాలు
- ప్రయోజనం పొందే మండలాలు : 4 (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)
- 44 గ్రామాలకు ప్రయోజనం
- కాల్వల పొడవు : 197 కి.మీ.
- ఎడమ కాలువ పొడవు : 24.15 కి.మీ
- ప్రధాన కాలువ పొడవు : 24.10 కి.మీ



పడావు నేలల్లో..

సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.



'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



మూడో విడత హరితహారంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా నాటాల్సిన మొక్కలు 37.90 కోట్లు

22.17 కోట్లు

ఇప్పటివరకు హైదరాబాద్ సహ 30 జిల్లాల్లో నాటిన మొక్కలు..

అన్ని జిల్లాల్లో కలిపి ఇంకా 42 శాతం మొక్కలు నాటాలి. వర్షాభావం వల్లే మొక్కలు నాటడంలో జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు.

మూడో 'సారి'.. 58%

అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికీ 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్ నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు

ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.


హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."



మూడో విడతలో ఇప్పటివరకు నాటిన మొక్కల శాతం

మొత్తం 31 జిల్లాల్లో నాటాల్సిన మొక్కల శాతం



13 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47



ఇంటికి ఏర్పాటు చేసిన ఐరన్ గ్రిల్



ఆధునీకరణకు ముందు పాత ఇల్లు



ఇంటి చుట్టూ వేసిన రేకుల పందిరి

రక్షణ కవచం

వానరుల బారి నుంచి తప్పించుకునేందుకు గ్రిల్ ఏర్పాటు

దొంగతనాలు జరుగకుండా ఓ వ్యాపారి చెక్

ఇంట్లో దొంగతనాలు జరుగకుండా.. కోతుల నుంచి తన నివాసాన్ని.. ఇంట్లో సామగ్రిని రక్షించుకునేందుకు వ్యాపారి ఓ ఆలోచనకు వచ్చాడు. వెంటనే దాన్ని ఆచరణలో పెట్టి కోతులు, దొంగల బారి నుంచి రక్షణ పొందాడు.

దమ్మపేట(అశ్వారావుపేట): దమ్మపేటకు చెందిన వస్త్ర వ్యాపారి పసుమర్తి మధుసూదన్‌రావు ఇంట్లో నిత్యం వానర సైన్యం ప్రవేశించడం, ఇంట్లో సరుకులను చిందరవందర చేస్తున్నాయి. వంట పాత్రలను ఎత్తుకెళ్లి ఎక్కడో పడేస్తున్నాయి. దీంతో ఆయన విసుగు చెంది వానరుల నుంచి ఇంట్లో సామగ్రిని రక్షించుకోవాలనుకున్నాడు. అంతే అనుకున్నదే తడవుగా ఇంటి చుట్టూ ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేశాడు.. కనీసం వర్షం సమయంలో ఒక్క చుక్క నీరు కూడా తన ఇంటి ఆవరణలో పడకుండా ఇంటి పోర్టికోతో పాటుగా, చుట్టూ ఇనుపరేకులతో పందిరి వేశాడు.. ఇంటి ముందు పెద్దగేటు ఏర్పాటు చేశాడు. కొత్త మనిషి ఆ ఇంట్లోకి వెళ్లాలంటే పెద్ద యుద్ధం చేసిన పని అవుతుంది. ప్రస్తుతం ఆ ఇంట్లోకి కోతికాదు కదా.. కనీసం కాకి కూడా వెళ్లేంత సందు లేదు. దీంతో పాటు ఇంట్లోకి దొంగలు ప్రవేశించడం కూడా కష్టమే.. దాదాపు రూ.3.50 లక్షలతో ఇంటిని ఆధునీకరించి దమ్మపేటకు ల్యాండ్ మార్క్‌గా చేశారనడంలో అతిశయోక్తి లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇల్లు గుల్ల అవుతుంది



తాము ఇంటికి తాళం వేసి వస్త్ర దుకాణంలో ఉంటాం. కోతులు ఇళ్లపై పడి నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. కోతుల సమస్యతో మూడేళ్లుగా అనేక రకాలుగా నష్టపోయాం. దీంతో కోతుల నుంచి రక్షణ పొందాలనుకున్నాం. ఇంటి చుట్టూ ఐరన్ గ్రిల్ పెడదామని ఆలోచన వచ్చింది. దాన్ని వెంటనే అమలు చేశాం. ఇప్పుడు కోతుల బెడద లేదు..దొంగల భయం లేదు.

పసుమర్తి మధుసూదనరావు

వెజిటబుల్ వినాయకుడు..



కూరగాయలతో అలంకరించిన వినాయకుడు

ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

కారేపల్లి(వైరా): కారేపల్లి పెద్దమ్మ గుడి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని భక్తులు కూరగాయలతో అలంకరించి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి ఈశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ కూరగాయలతో వినాయకుడిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొడుగు శ్రీనివాసరావు, కార్యదర్శి నర్సింగ్ ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు తురక నారాయణ, కంచి రమేష్, చిరునోముల రామారావు, వాకాటి సురేష్, రాందాస్, చిన్ని రామ్మూర్తి , బద్దె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



గణనాథుని చేతిలో ఉన్న 111 కేజీల లడ్డు

111 కేజీల భారీ లడ్డు..

ఇల్లెందురూరల్: మండపాలలో కొలువుదీరిన గణనాథుడికి మూడోరోజు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల పంచాయతీ సుభాష్‌నగర్ జానకీ కోదండ రామాలయంలో కొలువుదీరిన వినాయకుడి చేతిలో ఆలయ కమిటీ 111 కేజీల భారీ లడ్డూను ఏర్పాటు చేశారు. ఈ లడ్డూను ఓ భక్తుడు ప్రత్యేకంగా తూర్పుగోదావరి జిల్లా తాపేశ్వరంలో తయారు చేయించి పంపిచినట్లు వారు తెలిపారు.

దాతలూ.. దయచూపండి

చిన్నారి గుండెకు రంధ్రం

ఆపరేషన్‌కు రూ.3 లక్షలు కావాలని బాలుడి తల్లిదండ్రుల వేడుకోలు

కన్నీటి గాథ



తల్లి నర్సమ్మతో కుమారుడు ప్రతాప్

పాల్వంచరూరల్: రెక్కాడితో కానీ డొక్కాడని ఆ నిరు పేద కుటుంబానికి చెందిన చిన్నారి గుండెకు రంధ్రం పడటంతో ఆపరేషన్ చేయించాలంటే వైద్యులు రూ.3 లక్షలు ఖర్చు అవుగతుందంటున్నారు. అంత ఆర్థిక స్తోమతలేక తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉలవ్వనూరు గ్రామానికి చెందిన కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పానుగంటి సాంబయ్య, నర్సమ్మ దంపతులకు బాలవొద్దిరాజు, ప్రతాప్(4) ఉన్నారు. పెద్ద కుమారుడు 4వ తరగతి చదువుకుంటున్నాడు. మొదటితరగతి చదువుతున్న చిన్న కుమారుడు ప్రతాప్ గండెకు రంధ్రం పడింది. దీంతో బాలుడు సక్రమంగా భోజనం చేయకపోవడం కొద్దిదూరం నడిస్తే ఆయసం వచ్చి కింద కూలబడిపోతున్నాడు. అది చూసిన తల్లిదండ్రులు రూ.50 వేలు అప్పులు చేసి కొంతకాలం క్రితం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అయినా దగ్గ లేదు. ఆపరేషన్ చేస్తే నయం అవుతుందని అందుకు రూ.3 లక్షలకు పైగా ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో అంత డబ్బు చేతిలో లేక ఏంచేయాలో అర్థంకాక దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

నా బిడ్డ ఆపరేషన్‌కు దాతలు కరుణించాలి: ప్రతాప్ తల్లి నర్సమ్మ

గుండె జబ్బుతో బాధపడుతున్న నా బిడ్డ బతకాలంటే రూ.3 లక్షల ఖర్చుచేసి ఆపరేషన్ చేయాలి. అందుకు తన వద్దం అంత సొమ్ములేదు. బిడ్డను బతికించేందుకు దాతలు సహకారం అందించాలని వేడుకుంది. ఎస్‌బీఐ కిన్నెరసాని బ్రాంచ్ అకౌంట్ నంబర్ 62304284941, 8297100897కు సంప్రదించాలని కోరారు.

భద్రాద్రి కొత్తగూడెం | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

స్వచ్ఛత.. పరిశుభ్రత

సింగరేణిలో ఉద్యమంలా స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం

> "గాంధీజీ కలలు కన్న భారత దేశం కోసం అందరూ శ్రమించాలి. అది స్వచ్ఛత, పరిశుభ్రతతోనే సాధ్యమవుతుంది. ప్రతీ మనిషి సంవత్సరానికి వంద రోజులు, వారానికి రెండు గంటలు స్వచ్ఛ భారత్ కోసం కేటాయించాలి. పచ్చదనం, పరిశుభ్రతకు తోడ్పాటునందిస్తూ వచ్చే అక్టోబర్ 2 గాంధీజీ 150వ జయంతి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి"
>
> – ప్రధాని నరేంద్రమోదీ

గోదావరిఖని,యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): దేశ ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్‌లో ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని సింగరేణి సంస్థ కూడా పరిశుభ్రత పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. ఆగస్టు 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా ప్రతీ గని, ఓసీపీ, డిపార్ట్‌మెంట్‌లో పరిశుభ్రతను మెరుగు పరుస్తోంది.

రోజూ గంట పాటు..

సింగరేణిలో చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో రోజూ ఉదయం గంటపాటు శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ గని, డిపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్నారు. ఉదయం హాజరు పడిన తర్వాత అధికారులు, కార్మికులు, ఉద్యోగులందరు కలిసి గని, డిపార్ట్‌మెంట్, ఓసీపీల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. చెత్తను ఏరివేసి, అదే స్థలంలో మొక్కలను నాటుతున్నారు. మొక్కలను రెండేళ్ల వరకు సంరక్షించేలా అధికారులు, కార్మికులు బాధ్యత తీసుకుంటున్నారు.

అవగాహన కార్యక్రమాలు

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రజలందరికీ తెలిపేందుకు వీలుగా సింగరేణి అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సేవా సమితి సభ్యులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ భారత్ ఎలా ఉండాలనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలను ఏర్పాటు చేసి శుభ్రత, పరిశుభ్రత గురించి వివరించారు.



ఆర్జీ-2 ఏరియాలో గనులపై పిచ్చి మొక్కలను తొలగిస్తున్న కార్మికులు



ఆర్జీ-1 ఏరియాలోని మేడిపల్లి ఓసీపీలో చెత్త తొలగిస్తున్న దృశ్యం

కార్మిక వాడల్లోనూ..

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని కార్మిక వాడల్లో కూడా నిర్వహించాలని కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నారు. క్వార్టర్ల పరిసరాల్లో చెత్త ఉండడం వల్ల కలిగే నష్టాలను వివరించి అప్పటికప్పుడు వారి సహకారంతో చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్నారు. క్వార్టర్ల ఏరియాలో చెత్తను కింద పడేయకుండా కుండీలను ఏర్పాటు చేశారు. కార్మిక వాడల్లో కూడా కార్మిక కుటుంబాలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత కోసమే..



కాలనీలలోని రహదారులను కంపెనీ పక్షాన శుభ్రం చేస్తుండగా...ఇంటి పరిసరాలను, గనిలో వారు పనిచేసే చోట పరిసరాలను ఎవరికి వారు శుభ్రం చేసుకునేందుకు కార్మికులకు అవగాహన కల్పిస్తున్నాం. మొక్కల పెంచడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ వాటిని విరివిగా నాటేలా చర్యలు తీసుకుంటున్నాం.

– వి.విజయ్‌పాల్‌రెడ్డి, ఆర్జీ–1 జీఎం

ప్రాధాన్యమిస్తున్నాం



స్వచ్ఛ పక్వాడకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం. కార్మిక వాడలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుంది. సంస్థ సీఎండీ ఆదేశాల మేరకు డివిజన్‌లోని అన్నిగనులు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాలను చేపట్టాం. ఈ నెల 22,23వ తేదీల్లో రెండు రోజుల పాటు ఆర్జీ–2 ఏరియాలో నిర్వహించారు.

– జీఎం విజయబాబు, ఆర్జీ–2 ఏరియా

టీబీజీకేఎస్ ఎన్నికల ప్రణాళిక సిద్ధం

కోల్‌బెల్ట్ ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగింత

కొత్తగూడెం/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): అక్టోబర్ 5న సింగరేణిలో జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రణాళికలను తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సిద్ధం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో యూనియన్ అగ్ర నాయకులతో పాటు వివిధ ఏరియాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయా ఏరియాల ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఏరియాల వారీగా ఎన్నికల బాధ్యతలను అప్పగించారు. ఇల్లెందు, మణుగూరు ఏరియాలను ఎంపీ సీతారామ్‌నాయక్‌కు, కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్‌లను ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలను బాల్కసుమన్‌కు, ఆర్జీ–1, ఆర్జీ–2, ఆర్జీ–3 ఏరియాలను ఎంపీ వివేక్‌కు అప్పగించారు. భూపాలపల్లి పసునూటి దయాకర్‌కు, గొల్లేటి ఏరియాకు ఆయా ఏరియా ప్రతినిధులకు అప్పగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, పుట్ట మధు, నల్లాల ఓదేలు, దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మి, దివాకర్‌రావు, పురాణం సతీష్, భానుప్రసాద్, నారద లక్ష్మణ్‌రావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు ఆకునూరి కనరాజు, కెంగెర్ల మల్లయ్య, వెంకట్రావ్, మిరియాల రాజిరెడ్డి, సారంగపాణి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జీకే ఓసీని సందర్శించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి రక్షణ, పర్యావరణ చర్యలను వివరించిన డైరెక్టర్లు



పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులు



ఫొటో స్టాల్‌ను పరిశీలిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు

సింగరేణి (కొత్తగూడెం): ఏరియాలోని గౌతంఖని ఓపెన్ కాస్టు గనిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్రీ)కి చెందిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, 13 మంది సభ్యులు ఆదివారం సందర్శించారు. జీకే ఓసీని సందర్శించేందుకు వచ్చిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, కమిటీ సభ్యులను సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, ఇతర డైరెక్టర్లు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఓసీ వ్యూ పాయింట్ నుంచి ఓసీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, వెలికితీత, రవాణా తదితర విషయాలను సింగరేణి చైర్మన్, ఇతర డైరెక్టర్లు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి వివరించారు. అనంతరం సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేసిన రక్షణ, ఎన్విరాల్‌మెంట్, హరిత హారానికి సంబంధించిన ఫొటోప్యాచర్స్‌ను చైర్మన్, డైరెక్టర్లు వివరించారు. వ్యూపాయింట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ సేఫ్టీ పరికరాలు, ప్లాంటేషన్, ఓబీ మిషనరీ, రెస్క్యూ మెటీరియల్‌ను బృందానికి పరిచయం చేసి, ఏవిధంగా ఉపయోగపడతాయో వివరించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఓసీలలో యాజమాన్యం చేపడుతున్న పర్యావరణ చర్యలు, ఓబీలపై ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ల వివరాలను, ఇటీవల కాలంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డైరెక్టర్లు కమిటీకి వివరించారు. అనంతరం ఓబీపై ఉన్న డంప్‌యార్డ్ వద్దగల ప్లాంటేషన్‌ను కమిటీ బృందం పర్యవేక్షించింది. వెంకటేష్‌ఖని భూగర్భగనిలోకి దిగి గనిని సందర్శించి, గనిలో గల యంత్రాల వివరాలను, కార్మికుల సంక్షేమ పథకాలు, రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జె.పవిత్రన్‌కుమార్, జి.భాస్కర్‌రావు, చంద్రశేఖర్, శంకర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆరీఓ ఎం.వి.రవీంద్రనాథ్, చుంచుపల్లి తహసీల్దార్ స్వామి, డీఎస్పీ సురేందర్‌రావు, సీఐలు శ్రీనివాస్, సక్రు, సింగరేణిలోని అన్ని విభాగాల జీఎంలు, అధికారులు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు..

హైపవర్ వేతనాలు అమలు చేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): కోలిండియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపై తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య వెల్లడించారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోలిండియా స్థాయిలో లక్షమంది కాంట్రాక్టు కార్మికులు అన్ని విభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. వీరందరికి నేషనల్ వేజ్ బోర్డు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు కార్మికులకు వెంటనే హైపవర్ వేతనాలను అమలు చేయాలన్నారు. 2013 జనవరిలో హైకోర్టు ఇచ్చిన తీర్పుప్రకారం యాజమాన్యం ముందుకు సాగాలన్నారు. సమానపనికి సమాన వేతనం కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని కోరారు. దీని కోసం దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు గత నెల 30న కోల్‌కతా రాష్ట్రంలోని అస్సోసోల్‌లో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఎ.వెంకన్న, నరేష్, తోకల రమేష్, దుర్గయ్య, రాజనర్సు, శంకర్, నిర్మల, వాసుదేవరెడ్డి, సమ్మయ్య, సుధాకర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగాల సాధనలో విఫలం

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణి యాజమాన్యంతో పోరాడే సత్తా ఉన్న హెచ్‌ఎంఎస్ యూనియన్‌ను గెలిపించాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. ఆదివారం ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 కృషి భవన్‌లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు. గుర్తింపు యూనియన్ వైఫల్యం మూలంగా కార్మికుల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాల విషయంలో గుర్తింపు యూనియన్ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ప్రశ్నించే నాయకులు లేకపోవడంతో కనీసం స్ట్రక్చర్ సమావేశాలు కూడా నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

హెచ్‌ఎంఎస్ యూనియన్ పుట్టింది ఓసీపీ–3 నుంచి అన్నారు. ఈసారి ఎన్నికల సమర శంకారావం ఇక్కడి నుంచే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రాతినిధ్య సంఘంగా అన్నీ పారదర్శకంగా పనులు చేయించామన్నారు. కార్మికుల బరోసా ఉంటే మరిన్ని విజయాలు సాధిస్తామని పేర్కొన్నారు. గేట్ మీటింగ్‌లో నాయకులు దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రావు, మామిడి తిరుపతి, సోమయాజులు, రామయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర సర్కార్ మొండిచేయి

పోలవరం ముంపు రైతుల రుణాల చెల్లింపులో తిరకాసు

- ఖమ్మం డీసీసీబీ, ఇతర బ్యాంకులకు రూ.60 కోట్ల బకాయిలు
- హైకోర్టును ఆశ్రయించిన డీసీసీబీ
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు

పోలవరం ముంపు రైతులు వ్యవసాయ, ఇతర అవసరాలకు తీసుకున్న అప్పులు చెల్లింపులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుంది. ఖమ్మం జిల్లాలోని కేంద్ర సహకార బ్యాంక్, వాణిజ్య బ్యాంకులకు ఆంధ్ర సర్కార్ పంట రుణాల బకాయిలు రూ.60 కోట్ల మేరకు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రం విడిపోయి నాలుగేళ్లు గడుస్తున్నా బకాయిల చెల్లింపు విషయంలో స్పందించటం లేదు. దీంతో డీసీసీబీ హైకోర్టును ఆశ్రయించగా కోర్టు ఆంధ్ర సర్కార్‌కు అంక్షింతలు వేసింది.

ఖమ్మంవ్యవసాయం: రాష్ట్రం విడిపోయిన సందర్భంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ముంపు ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన కూనవరం, వరరామచంద్రాపురం, చింతూరు, కుక్కునూరు మండలాలు పూర్తిగా, భద్రాచలం, బూర్గంపాడు మండలాలు పాక్షికంగా ఉన్నాయి. భద్రాచలం టౌన్ మినహా మండలంలోని 70 గ్రామాలు ముంపు ప్రాంతంలో ఉన్నాయి. బూర్గంపాడు మండలంలో 6 గ్రామాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలన్నింటినీ ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారు. ఈ ప్రాంతమంతా ఏజెన్సీ పరిధిలోనే ఉంది. ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డీసీసీబీ), ఇతర వ్యాణిజ్య బ్యాంకులు పలు రకాల రుణాలను ఇచ్చాయి. ఖమ్మం డీసీసీబీ, వాణిజ్య బ్యాంకులు పంట రుణాల కింద దాదాపు కోట్ల రూపాయలను రుణాలుగా ఇచ్చాయి. ప్రతి ఏటా ఈ అప్పులు, రుణాలు బ్యాంకులు వసూలు చేయటం, తిరిగి రైతులకు అప్పులు ఇవ్వటం జరిగింది. రాష్ట్రం విడిపోయిన తరువాత తెలంగాణకు చెందిన(ఖమ్మం జిల్లాలోని) పోలవరం ముంపు ప్రాంతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ జిల్లాల్లో చేర్చారు. భద్రాచలం, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాలు తూర్పుగోదావరి జిల్లాలో, కుక్కునూరు, బూర్గంపాడు మండలాలు పశ్చిమ గోదావరి జిల్లాల్లో కలిపారు. ఖమ్మం డీసీసీబీ ఈ ముంపు ప్రాంతంలో భద్రాచలం, కూనవరం, కుక్కునూరు, బూర్గంపాడు బ్రాంచ్‌లను నిర్వహిస్తుంది. ఈ నాలుగు బ్రాంచ్‌ల పరిధిలో 8 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నాయి. ఈ ప్రాథమిక సహకార సంఘాల్లోని 5,005 మంది రైతులకు దాదాపు రూ.13 కోట్లను పంట రుణాలుగా ఇచ్చారు. వాణిజ్య బ్యాంకులు సుమారు రూ.25 కోట్లు రుణాలుగా ఇచ్చారు. ఈ రుణాలను 2014కు ముందే ఇచ్చారు. ముంపు ప్రాంతం విలీన సమయంలో ఆంధ్ర సర్కార్‌కు ఖమ్మం డీసీసీబీ, వాణిజ్య బ్యాంకులు పంట రుణాలు, ఇతర రుణాలకు సంబంధించిన నివేదికలను అందజేశారు.

రెంటికి చెడ్డ 'ముంపు' బాధితులు

రాష్ట్రం విడిపోయిన తరువాత వచ్చిన ఎన్నికల్లో అక్కడి ప్రభుత్వం, ఇక్కడి ప్రభుత్వం రైతులకు రుణమాఫీలను ప్రకటించాయి. అయితే ముంపు ప్రాంతం ఆంధ్రాలో కలవటంతో ఈ మాఫీ బాధ్యత ఆ ప్రభుత్వానికే ఉంటుంది. అయితే అక్కడి సర్కార్ రుణమాఫీలో ఈ రైతులను చేర్చలేదు. దీంతో ఆ రైతులు రుణమాఫీలకు నోచుకోలేదు. ఆ సర్కార్ ముంపు ప్రాంతాల రైతుల రుణాలను మాఫీ చేసి, ఆ రుణాలు ఇచ్చిన ఖమ్మం జిల్లా బ్యాంకులకు ఆ మొత్తాలను జమ చేస్తే ఈ ఇబ్బందులు తలెత్తేవి కావు. ఆంధ్ర సర్కార్ ఆ విధానాన్ని అవలంభించలేదు. తమ అప్పులను చెల్లించాలని ఖమ్మం డీసీసీబీ పాలక వర్గం, జాతీయ బ్యాంకులు ఆంధ్ర ప్రభుత్వానికి తరచూ నివేదికలు ఇస్తూనే ఉంది. డీసీసీబీ అక్కడి ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ చైర్మన్‌కు, సహకార శాఖ మంత్రికి, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌లకు పంట రుణాలు చెల్లించాలని అనేకసార్లు అభ్యర్థించారు. ఆంధ్ర పాలకుల నుంచి స్పందన లేకపోవటంతో ఖమ్మం డీసీసీబీ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఆంధ్ర సర్కార్ తీరు పట్ల అక్షింతలు వేసింది. వెంటనే బకాయిలు చెల్లించాలని కోర్టు పేర్కొంది. అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. దీంతో డీసీసీబీకి రావలసిన అసలు మొత్తం(పంట రుణాలు, ఇతర రుణాలు) రూ.13 కోట్లు ఈ నాలుగేళ్లకు సంబంధించిన వడ్డీ దాదాపు రూ.6 నుంచి రూ.7 కోట్లు బకాయిలుగా పేరుకుపోయాయి. ఇదే తరహాలో ఇతర వాణిజ్య బ్యాంకులకు అసలు మొత్తం సుమారు రూ.25 నుంచి రూ.30 కోట్లు వాటికి సంబంధించిన వడ్డీ రూ.10 నుంచి రూ.15 కోట్లు రావలసి ఉంది. మొత్తంగా సుమారు రూ.60 కోట్ల మేరకు ఆంధ్ర సర్కార్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తాలను ఆంధ్ర ప్రభుత్వం చెల్లించకపోవడం పట్ల ఇక్కడి ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డీసీసీబీ బ్రాంచ్‌లను విలీనం చేయని ఆప్కాబ్

ఈ వ్యవహారం ఇలా ఉండగా, డీసీసీబీ బ్రాంచ్‌లను ఆ ప్రభుత్వం విలీనం చేసుకోవటం లేదు. బకాయిల చెల్లింపునకు ముందుకు రాకుండా, బ్యాంక్ బ్రాంచ్‌లను విలీనం చేసుకోకుండా ఆంధ్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోంది.

డీసీసీబీకి రావలసిన పంట రుణాల వివరాలు

పీఏసీఎస్	రైతులు	రుణ మొత్తం రూ.లలో
భద్రాచలం	2,275	3,20,00,000
కూనవరం	620	1,60,50,067
వీఆర్‌పురం	454	74,79,368
చింతూరు	536	1,81,80,330
కుక్కునూరు	706	2,79,60,535
వింజరం	40	12,71,990
రుద్రమకోట	192	17,95,429
బూర్గంపాడు	182	69,25,702
మొత్తం	5,005	11,16,63,421



బకాయి వసూలుకు అన్ని చర్యలు చేపట్టాం

పోలవరం ముంపు ప్రాంతాల రైతులకు ఇచ్చిన పంట రుణాల బకాయిలు వసూలు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించటం సరైంది కాదు. బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత ఆ ప్రభుత్వంపై ఉంది. బకాయిలను వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ చైర్మన్

అర్హులైన ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు

టీఎన్‌జీవోస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు ఏలూరి



మాట్లాడుతున్న ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మంసహకారనగర్: ఖమ్మం జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో సభ్యులైన ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం టీఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్లో హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం పొంది రెండు జిల్లాల్లో పనిచేస్తున్న వారందరికీ స్థలాలు అందేలా కృషి చేస్తామన్నారు. సొసైటీ పరిధిలో 2,094 ప్లాట్లు ఉన్నాయని, వాటిలో 141 ఖాళీ స్థలాలు ఉన్నాయని, 58 మంది సభ్యత్వం పొంది అర్హులుగా ఉన్నారని, మిగిలిన 83 ప్లాట్లకి అప్లికేషన్ ఆధారంగా సీనియారిటీ ప్రకారం కేటాయిస్తామన్నారు. వీటితో పాటు 233 ప్లాట్స్ పనికిరానివి ఉన్నాయని, 100 ప్లాట్స్ మాత్రమే అభివృద్ధి చేస్తే ఇళ్ల నిర్మాణానికి అనువుగా ఉంటాయన్నారు. స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నవారిలో సీనియారిటీ జాబితా ప్రకారం స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. టీఎన్‌జీవో పరిధిలోని రెండు కాలనీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు వివరించారు. సొసైటీలో సభ్యులందరికీ ఐడీ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. టీఎన్‌జీవో కాలనీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకారం తీసుకుని కార్పొరేషన్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మరో అవకాశం ఇస్తున్నామని వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. 2016–17కి ఆడిట్ పూర్తి అయిందని, కోర్టు కేసులు, 51 విచారణ ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు సభ్యులందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి పి.రాజారావు, ఉపాధ్యక్షుడు పెద్దిమళ్ల సత్యనారాయణ, ట్రెజరర్ గుంటుపల్లి వేణుగోపాలరావు, డైరెక్టర్లు గంగవరపు నరేందర్, కూరపాటి రంగరాజు, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల నుంచి సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కోఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్స్ అబ్జర్వర్లుగా బుద్ధనాయుడు, కృష్ణలు హాజరయ్యారు.

30న కేయూ పీజీ సెట్ రెండోదశ పరిశీలన

ఖమ్మంజెడ్పీసెంటర్: కాకతీయ, శాతవాహన యూనిర్సిటీ పరిధిలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈ నెల 30న సర్టిఫికెట్‌ల పరిశీలన ఉంటుందని, 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు వెబ్‌ఆప్షన్లు పెట్టుకోవచ్చని కేయూ డైరెక్టర్ ప్రొ.విరవీందర్, జాయింట్ డైరెక్టర్లు వై.వెంకయ్య, రాజకొమరయ్యాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశలో అడ్మిషన్ల ప్రకియలో అనివార్య కారణాల వల్ల సర్టిఫికెట్‌ల పరిశీలనకు హాజరుకాని అన్ని సబ్జెక్టుల విద్యార్థులు మాత్రమే రెండో దశలో జరిగే పరిశీలనకు హాజరు కావాలని కోరారు. మొదటి దశలో సర్టిఫికెట్‌ల పరిశీలన జరిగిన విద్యార్థులు కళాశాలలు మార్చుకొనేందుకు ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు ఆప్షన్లు పెట్టుకోవచ్చన్నారు.

గురుకులాలకు త్వరలో నిధులు

రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణరెడ్డి


సిబ్బందితో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

వైరా: జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరు చేయనున్నట్లు, ఇప్పటికే అవసరమైన ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గురుకుల విద్యాలయాల రాష్ట్ర కార్యదర్శి ఏ.సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. వైరాలో నూతనంగా ప్రారంభించిన గురుకుల కళాశాల అభివృద్ధికి త్వరలో భవన నిర్మాణం చేపడతామని, తాత్కాలికంగా ఉన్న గదుల్లోనే తరగతులు నిర్వహించి విద్యార్థినిలకు సౌకర్యాలు కల్పించాలన్నారు.

త్వరలో నిర్మించే భవనాల్లో ప్రత్యేకించి డార్మేటరీ, భోజనశాల, ల్యాబ్‌లు నిర్మాణం చేపట్టి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది సమయపాలన పాటించి విద్యార్థినిలకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఆయన వెంట ఏజీఓ జీవీ వసంతరావు, డీఈ యూసఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ నాగభూషణం, సుజాత, రమ, సుదర్శన్‌రావు, కృష్ణారావు, విద్యా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి నాగేశ్వరరావు తదితరులున్నారు.

నూరుశాతం ఫలితాలు సాధిస్తాం

ఏన్కూరు(వైరా): ఈ ఏడాది పదవతరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధిస్తామని తెలంగాణ గురుకుల విద్యాలయాల కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తెలిపారు. స్థానిక గురుకుల విద్యాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్రంలోని 35 గురుకులాలకు 15 గురుకులాల్లో నూరుశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది 6 పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుకుల విద్యాలయాల ఏజీఓ వసంతరావు, డీఈ యూసఫ్, ప్రిన్సిపాల్ బండి జితేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు:
నేనే రాజు నేనే మంత్రి: మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), **ఆనందో బ్రహ్మ:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **ఫిదా:** దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), **ఫిదా:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **జయ జానకి నాయక:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **శమం తకమణి:** వేణుగోపాల్ (పాల్వంచ), **దండుపాల్యం-2:** శాంతి, (పాల్వంచ), **లై:** పరమేశ్వరి (కొత్తగూడెం)

మున్సిపల్ సమాచారం

కొత్తగూడెం అర్బన్ : మున్సిపల్ కమిషనర్ సైపుల్లా అహ్మద్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

కొత్తగూడెం రైతుబజార్

కూరగాయలు		కిలో ధర(రూ.)
టమాట	–	40
పచ్చిమిర్చి	–	50
వంకాయ	–	25
బెండకాయ	–	40
చిక్కుడు	–	40
ఆలుగడ్డ	–	25
దొండకాయ	–	30
గోరుచిక్కుడు	–	40
బీరకాయ	–	40
కాకరకాయ	–	40
ఉల్లిగడ్డ	–	20
సొరకాయ	–	20
చామగడ్డ	–	40
దోసకాయ	–	35

–కొత్తగూడెం అర్బన్

రెండు ట్రాక్టర్లు, డోజర్ పట్టివేత

పాల్వంచరూరల్: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, లోడింగ్ చేసే డొజర్‌ను ఆదివారం రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి తహసీల్దార్ బి.గన్యా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గట్టాయిగూడెంలో మొర్రేడువాగు నుంచి పాతపాల్వంచ మీదుగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను, డోజర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

వచ్చేనెల 26న భగవద్గీత కంఠస్థ పోటీలు

కొత్తగూడెంఅర్బన్: గీతా జయంతి సందర్భంగా వచ్చేనెల 26న భగవద్గీత కంఠస్థ పోటీలు జరుగనున్నాయని విశ్వహిందూ పరిషత్ అఖిల భారత సహ కార్యదర్శి సత్యంజీ తెలిపారు. ఆదివారం పట్టణంలో విశ్వహిందూ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్యంజీ మాట్లాడారు. రాబోయే మూడు నెలల కాలంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మాట్లాడారు. కూరపాటి రవీందర్, అక్కిరెడ్డి మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

సుజాతనగర్: స్థానిక సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–97లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు.



గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అర్జున్‌రావు



మాట్లాడుతున్న అర్జున్‌రావు

పాల్వంచ: గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వై.అర్జున్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక షాన్‌బాగ్ ఫంక్షన్‌హాల్‌లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ వైద్యులపై ప్రభుత్వ యంత్రాంగం దాడులు చేస్తున్నాయన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పారామెడికల్ శిక్షణ తరగతులు ప్రభుత్వం నిర్వహించి చట్టభద్రత కల్పించాలని కోరారు. డబల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పొనకంటి ఉపేందర్ రావు, సంజీవరావు, ఇస్సాన్ ఉద్దీన్, ఎండి.అబ్దుల్ రహీం, కొమరం రామారావు, లక్ష్మీనారాయణ, బి.రమేష్‌బాబు, కృష్ణదాసు పాల్గొన్నారు.

ప్రసాదరావు మృతి తీరనిలోటు

కొత్తగూడెంక్రైం: పట్టణ పరిధిలోని కూలీలైన్‌లో నివాసముంటున్న భీమా ప్రసాదరావు మృతి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ప్రసాదరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఎంపీవెంట కొదమసింహం పాండురంగాచార్యులు, జెవిఎస్.చౌదరి, ఆళ్ల మురళి, గోపాలరావు, శ్రీను, బండి రాజుగౌడ్, లగడపాటి రమేష్ ఉన్నారు.



ప్రసాదరావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ పొంగులేటి

వనమా నివాళి

కొత్తగూడెంక్రైం: పట్టణ పరిధిలోని సూర్యప్యాలెస్ ప్రాంతానికి చెందిన భీమా ప్రసాదరావు (82) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ప్రసాదరావు గృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ.రజాక్, కాసుల వెంకట్, ఎస్.కె.అన్వర్‌పాషా, శ్రీధర్, ఎం.డి.అలీ తదితరులు ఉన్నారు.

పలువురికి ఎమ్మెల్యే మదన్‌లాల్ పరామర్శ



కాకర్లలో రజిని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మదన్‌లాల్

జూలూరుపాడు: ఇటీవల మృతి చెందిన గుండెపుడి గ్రామసర్పంచ్ పొనుగుపాటి శ్రీనివాసరావు, కంచర్ల లచ్చమ్మ కుటుంబాలను, నల్లబండబోడు గ్రామానికి చెందిన బచ్చల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, కాకర్ల గ్రామానికి చెందిన పాముల రజిని కుటుంబాన్ని, వెంగన్నపాలెం గ్రామానికి చెందిన చంద్రగిరి సీతమ్మ కుటుంబాలను ఎమ్మెల్యే మదన్‌లాల్ ఆదివారం పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడు చిట్టిబాబు, వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, చావా వెంకటరామారావు, రాంశెట్టి రాంబాబు, లేళ్ల వెంకటరెడ్డి, కొమ్మినేని పాండురంగారావు, యండపల్లి చిట్టిబాబు పాల్గొన్నారు.

Zone Guide

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

కొత్తగూడెంరూరల్: జిల్లాలోని కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తామని, ఉద్యోగులు పాల్గొని జయ ప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజు, బి.రాందాసులు కోరారు. ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో జిల్లా కోశాధికారి ఎస్. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వరరావు, ఎన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ ఎన్నిక

పాల్వంచరూరల్: మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల, పాఠశాలలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా లాటరీ పద్ధతిలో పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడాదిపాటు కొనసాగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇంటర్వ్యూ

అనిల్‌కుమార్
అంశం : రహదారుల అభివృద్ధి
పంచాయతీరాజ్‌శాఖ ఏఈ



సాక్షి: మండలంలో రహదారుల నిర్మాణంకోసం ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి?
ఏఈ: మండలంలో నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్(ఎన్ఆర్ఈజీఎస్) కింద 26 రహదారుల నిర్మాణంకోసం రూ.1.3కోట్లు మొదటి విడుతకింద మంజూరుకాగా ఇందులో 22 రహదారుల నిర్మాణం పూర్తి చేశాం.
సాక్షి: రెండో విడుతలో ఎన్ఆర్ ఈజీఎస్ కింద ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి?
ఏఈ: ఎన్ఆర్ఈజీఎస్ కింద రెండో విడుతలో జగన్నాథపురం, ఉల్వనూరులో 2రోడ్లు నిర్మాణం కోసం రూ.15లక్షలు మంజూరు అయ్యాయి.
సాక్షి: ఎన్ఆర్ఈజీఎస్ కింద మూడో విడతలో ఎన్ని రహదార్లు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి?
ఏఈ: మూడో విడుతలో రూ.15లక్షల వ్యయంతో పాండురంగాపురం, నాగారం, యానంబైల్ గ్రామాల్లో మూడు రోడ్లు మంజూరు అయ్యాయి.
సాక్షి: మంజూరైన నిధులతో ఎన్ని పనులు పూర్తి చేశారు?
ఏఈ: ఎన్ఆర్ఈజీఎస్ కింద మొదటి విడుతలో ఇంకా నాలుగు రోడ్లు నిర్మాణం చేయాల్సి ఉంది. రెండు, మూడో విడుతల కింద మంజూరైన రోడ్లు నిర్మాణ పనులను ఇంకా ప్రారంభించలేదు.
సాక్షి: నూతనంగా ఎన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేశారా? ఏఈ: సీఆర్ఆర్, నాబార్డు నిధులకింద పలు రహదారులకు ప్రతిపాదనలు పంపాం. బీసీ బాలికల హాస్టల్ భవన పనుల మరమ్మతులకు ప్రతిపాదనలు చేశాం.

–పాల్వంచరూరల్

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నొరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైసాలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) డుడుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుంద్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుంద్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర





24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special

Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
$= 63 + 98 = 161$ ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴ Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴ 50% ⇒ 141
∴ 100% ⇒ 141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
$\therefore x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ $\therefore y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25+10) - (13+10)}{(25+10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.}\% = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. $8.6 \times 4.5 \times 30.2 = 1168.74$
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7 + 8 + 2 + 4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్-కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్-రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్-రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్-రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్-రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



భద్రాద్రి కొత్తగూడెం | సోమవారం | ఆగస్టు | 28 | 2017 సాక్షి

పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలి

గురుకుల విద్యాలయాల సంస్థ రీజనల్ కో ఆర్డినేటర్ పుల్లయ్య



మాట్లాడుతున్న గురుకుల విద్యాలయాల సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ పుల్లయ్య



బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అలివేలును సత్కరిస్తున్నదృశ్యం

పాల్వంచరూరల్: గురుకుల విద్యాలయంలో చదువుకుని నేడు జేన్కో లో సేవలు అందిస్తున్న ఇంజినీర్లను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ప్రయోజకులు కావాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రీజనల్ కో ఆర్డినేటర్ పుల్లయ్య కోరారు. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలల్లో పూర్వ విద్యార్థులకు, ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమ్నాని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్సీఓ మాట్లాడారు. గురుకుల విద్యాలయంలో చదువుకుని నేడు ఇంజినీర్లుగా ఎదిగి చదువుకున్న గ్రామంలోనే ఉద్యోగాలు చేస్తున్న వారిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు.

పలువురికి సత్కారం

1998 నుంచి 2002 వరకు గురుకుల విద్యాలయంలో చదువుకుని నేడు కేటీపీఎస్‌లో ఎస్సీఈ, ఏడీఈలుగా విధులు నిర్వహిస్తున్న పూర్వవిద్యార్థులైన వరప్రసాద్ (ఎస్ఈ), ఏడీఈగా విధులు నిర్వహిస్తున్న దేశ్యా, నాగరాజు, రాంబాబు, శ్రీరాంమూర్తి, జయభాస్కర్ లతోపాటు బాలికల గురుకుల విద్యాలయానికి చెందిన ప్రిన్సిపాల్ అలివేలుతో మరో నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు గురుకుల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ద్వారా అవార్డు పొందిన ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేంద్ర సంఘం జోక్యం చేసుకోవాలి

టీఎన్జీఓ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు చల్లగుళ్ల

భద్రాచలం: మోసపూరితంగా ఎన్నికైన టీఎన్‌జీవో జిల్లా కమిటీని తక్షణమే రద్దు చేయాలని ఆ సంఘం భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జిల్లా కమిటీని ఏకపక్షంగా ఎంపిక చేయటంపై నిరశిస్తూ ఆదివారం భద్రాచలం డివిజన్ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా చల్లగుళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో భభద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీఓ కార్యవర్గ ఎన్నిక ఏకపక్షంగా జరిగిందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం రసాబసాగా జరిగిందని, స్థానిక బలంతో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారన్నారు. వారిపై కేంద్రం సంఘం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగియకముందే తమ కమిటీయే గెలిచిందని సొంతంగా ప్రకటించుకోవటం సమంజసం కాదన్నారు. సంఘ సభ్యుల అభిప్రాయాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించుకున్న అమర్నేని రామారావును సంఘం నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన వారు ఉపసంహరించుకోకుండానే ఏక పక్షంగా నేనే అధ్యక్షుడనని చెప్పుకొని, ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేశారన్నారు. ఎన్నికల అధికారి నియామక పత్రాన్ని ఇవ్వాల్సి ఉండగా, రామారావు కమిటీ ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ ఎంపికలకు స్పందన



బాస్కెట్‌బాల్ ఎంపికలు నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మంస్పోర్ట్స్: జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి సబ్‌జూనియర్ బాస్కెట్ బాల్ ఎంపికలకు స్పందన లభించింది. ఈ ఎంపికలను డాక్టర్ సతీష్ బాబు, బాస్కెట్‌బాల్ సీనియర్ క్రీడాకారుడు, రిటైర్డ్ పీఈటీ వీరభద్రం, సీనియర్ క్రికెటర్ వాహెద్ హాజరై ఎంపికలను ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ ఎంపికలకు రెండు జిల్లాల నుంచి 60 మంది క్రీడాకారులకు పైగా పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో జిల్లా జట్టును ఎంపిక చేస్తామన్నారు. జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవీ రమణయాదవ్ తెలిపారు. జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు ఆదినారాయణ, పీవీ వెంకటరమణ, శ్రీనివాస్, భరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

3కే రన్‌ను విజయవంతం చేయండి

ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహిందర్

కొత్తగూడెంటౌన్: ఆగస్టు 29తేదీన నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాల వద్ద నిర్వహించే 3కే రన్ విజయవంతం చేయాలని ఆది వారం ఓ ప్రకటనలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.మహిదర్ పిలుపునిచ్చారు. ఆగస్టు 29 తేదీన ఉదయం 7:30 నిమిషాలకు 3కే రన్ ప్రా రంభం అవుతుందని హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజుని పురస్కరించుకుని నేషనల్ స్పోర్ట్స్ డేగా జరుపుకుంటున్నామని కావునా 3కే రన్‌ను క్రీడాకారులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కె.మహీదర్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

వికలాంగుల అభివృద్ధికి త్వరలో కమిషన్

వికలాంగ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి

కొత్తగూడెంఅర్బన్: వికలాంగులు ఆత్మ గౌరవంతో బతికేందుకు త్వరలో కమిషన్ రానున్నదని వికలాంగ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో అయిలూరి సత్యనారాయణరెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగుల చైర్మన్‌గా తాను నియామకం అయినప్పటి నుంచి రుణాల రాయితీని 50 నుంచి 80శాతం వరకు పెంచినట్లు వివరించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ దివ్యాంగులు ఇంకా తక్కువ స్థాయిలో ఉన్నారని, ఫలాలు వారికి చేరువైనప్పుడే వారు కూడా సమాజంలో గౌరవంగా బతికే స్థాయి ఉంటుందన్నారు. అనంతరం అయిలూరి సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులు అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విభిన్న ప్రతిబావంతుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుండపనేని సతీష్, వివేకనంద యువజన సంఘం అధ్యక్షుడు లగడపాటి రమేష్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు ఉషారాణి, జేఏసీ నాయకులు మల్లెల రామనాథం, సిద్దెల రవి, సంఘం ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్, జగ్గుదాస్, శివరామకృష్ణ, నయీం, ఖాదర్‌బాబు, వెంకయ్య, రాములు, సభ్యులు వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



ఆలయం ఎదుట భక్తుల రద్దీ దృశ్యం (ఇన్‌సెట్) వాసుదేవరెడ్డి శాలువతో సత్కరిస్తున్న ఈఓ

పాల్వంచరూరల్: మండలంలోని జగన్నాధపురం సమీపంలో కొలువైన పెద్దమ్మతల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామునుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి భారులు తీరారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల కిటకిటలాడింది. అర్చకులు అమ్మవారికి సహస్ర నామార్చన, అభిషేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి ఆదివారం పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ సంకటాలశ్రీనివాసరావు,అర్చకులు స్వాగతం పలికారు.అమ్మవారిని దర్శింకున్న అనంతరం శేషావస్త్ర ప్రసాదాలను చైర్మన్‌కు ఈఓ అందజేశారు.

మధు సేవలు చిరస్మరణీయం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

ఖమ్మంకల్చరల్: ప్రజానాట్యమండలి కళాకారుడు మధుసూదన్‌రెడ్డి 'నవ్వు జీవి.. ధన్య జీవి' అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నా రు. ఇటీవల మృతిచెందిన ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు, నెలనెలా వెన్నెల గౌరవ అధ్యక్షుడు పన్నాల మధుసూదన్‌రెడ్డిని స్మరించుకుంటూ ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక మంచికంటిభవన్‌లో 'మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకాల్లో ఓ సాయంత్రం' పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు రెండు నిమిషాలపాటు శ్రద్ధాం జలి ఘటించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని మాట్లాడుతూ సాధారణంగా ఉద్యమకారులకు ఆవేశాలు ఉంటా యని, కానీ మధు అందుకు భిన్నంగా ఉంటూ పోరా టాలను సైతం నవ్వుతూ చేసి, సమస్యల పరిష్కారం దిశగా కృషి చేసేవాడని తెలిపారు. నవ్వు ఆరోగ్యానికే కాదు.. అన్ని సమస్యలకు పరిష్కారమని చాటి చెప్పేవాడని గుర్తుచేసుకున్నారు. కళాకారుడిగా, యాక్టర్‌గా, డైరెక్టర్‌గా ఏపాత్రనైనా పోషించి, తనదైన శైలిలో ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో ముందుండేవారని పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా చివరి శ్వాస వరకు పార్టీలోనే ఉన్నారన్నారు. ఆయన మరణం ప్రజా కళలకు తీరని లోటని తెలిపారు. తొలుత ఆయన్ను స్మృతిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు రచించిన గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు నెలనెలా వెన్నెల అధ్యక్ష, కార్యదర్శులు జగన్, ఏఎస్‌కుమార్, కళాపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు వీవీ అప్పారావు, నాగబత్తిని రవి, అరుణోదయనాగన్న, ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్‌నెట్‌వర్క్‌జనరల్ సెక్రటరీ రమేష్,ప్రజానాట్య మండలి నాయకులు కె.దేవేంద్ర, కె.జోజి, సదా నందం, ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ బాధ్యులు బయ్యన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



ములకలపల్లి మండల పరిధిలోని మంగపేట గ్రామానికి వెళ్లే రోడ్డంతా బురదమయంగా మారింది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కంకరతేలి గోతులు ఏర్పడ్డాయి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. స్పందించడంలేదని వాపోతున్నారు. ఇకనైనా స్పందించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

మాయదారి జ్వరం

పెరుగుతున్న బాధితులు • కొరవడుతున్న సౌకర్యాలు

నానాటికీ జ్వరపీడితు సంఖ్య పెరిగిపోతుండగా వైద్యులు, వైద్య సిబ్బంది సంఖ్య తగ్గుతూ వస్తోంది.. డిప్యుటైజేషన్ల పేరుతో ఇన్నాళ్లు మసిబూసి మారేడుకాయజేసిన ఉన్నతాధికారుల ఆట ఆగిపోవడంతో మళ్లీ సమస్యలు యథాతథంగా కొనసాగుతున్నాయి. దీంతో ఏజెన్సీ గ్రామాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు.. సీజనల్ జ్వరాలతో ఆస్పత్రులు నిండిపోతున్నాయి.

అశ్వారావుపేట: నియోజకవర్గంలో ఓ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), ఒక మాతా శిశు సంరక్షణ కేంద్రం (సీమాంక్), ఏడు పీహెచ్‌సీలు ఉన్నాయి. సీమాంక్ సెంటర్‌నుకు సిబ్బందిని కేటాయించి ప్రారంభించడానికి ఏడేళ్లుగా వీలుపడక, సీహెచ్‌సీని సీమాంక్‌లో కలిపేసే ప్రతిపాదనలు జరుగుతున్నాయి. దీనికి తోడు సీహెచ్‌సీ భవనాలు శిథిలావస్థలో ఉండటంతోపాటు సీమాంక్ భవనం కొత్తదవడం కాస్త కలిసొచ్చింది. భవనాలు, వైద్య పరికరాలు తప్ప ఇక్కడ సేవ చేసే వైద్య సిబ్బంది కొరవడ్డారు. ఒక గైనకాలజిస్ట్ ఉన్నా.. ఆమె ఎప్పుడూ విధులకు హాజరు కారు. సాక్షాత్తూ జిల్లా ఉన్నతాధికారులు సైతం ఆమెను మేమేమీ చేయలేమని.. ఎలాంటి చర్యలు తీసుకోలేమని బహిరంగంగా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఒక చిన్నపిల్లల నిపుణుడు, మత్తుమందు నిపుణుడు, నలుగురు డ్యూటీ డాక్టర్లు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే ఇక్కడ వైద్య సేవలు చేస్తున్నారు. ఇక సిబ్బంది విషయానికొస్తే ఇటీవల జరిగిన గొడవల కారణంగా భద్రాచలం, కత్తగూడెం ఆస్పత్రులకు డిప్యూటైషనుపై పంపించడంతో సిబ్బంది కొరత ఏర్పడింది. నియోజకవర్గ కేంద్రంలో రోజుకు 200 వరకు జ్వరపీడితులు, వారిలో 50 మంది సరాసరిన ఇన్‌పేషెంట్లుగా ఉంటున్నారు. కానీ ఇక్కడ వైద్యుల సంఖ్యతోపాటు మౌళిక వసతులను పెంచాల్సిన అవసరం ఉందని ఉన్నతాధికారులు గుర్తించి ఏళ్లు గడుస్తున్నా ప్రయోజనం మాత్రం లేదు.



అశ్వారావుపేట సీహెచ్‌సీలో జ్వరపీడితులు

క్యాంపులతో సరి: గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తనమూనాలు సేకరించి వైద్య సేవలనందించాల్సిన పీహెచ్‌సీ సిబ్బంది ఉత్తుత్తి క్యాంపులతో సరిపెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆశ కార్యకర్త, ఏఎన్ఎం, సూపర్‌వైజర్, డాక్టర్.. ఇలా పలు దశల్లో నెట్‌వర్క్ ఉన్నా.. కవరేజీ మాత్రం లేదనే ఆరోపణలున్నాయి. అశ్వారావుపేట మండలంలో ప్రత్యేకించి గర్భిణులకు రక్తహీనత ఉండటం.. వారికి సమయానికి చేయాల్సిన పరీక్షలు చేయకపోవడంతోపాటు మందులు, జాగ్రత్తలు అందించకపోవడం కారణంగా చాలా మంది గర్భిణులను కాన్పు సమయంలో వేరే ఆస్పత్రులకు తరలించారు. వేరే గ్రామంలోని అత్తగారింటి వద్ద నుంచి అశ్వారావుపేట మండలంలోని పుట్టింటికి వచ్చిన గర్భిణులను స్థానిక సిబ్బంది పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి. ఎన్నో కేసులు ఇక్కడి నుంచి సత్తుపల్లి, కొత్తగూడెం, ఖమ్మం రిఫర్ చేసిన దాఖాలాలున్నాయి. దోమల మందు పిచికారీ, వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రచార ఆర్భాటానికే తప్ప కావడిగుండ్ల, మల్లాయిగూడెం, కొండతోగు, పండువారిగూడెం, ఆసుపాక ప్రాంతాల్లో జ్వరపీడితులు 20కి చేరి అశ్వారావుపేట ఆస్పత్రి నిండిన తర్వాత ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తుంటారు. ఇదీ వైద్య శాఖ పనితీరు.

అప్పారావుపేట రోడ్డుకు కొత్తకళ


దమ్మపేట: మండల పరిధిలోని అప్పారావుపేట రోడ్డు కొత్తశోభను సంతరించుకుంది. దమ్మపేట నుంచి బొగ్గంరాజులుగుంపు వరకు 9 కిలోమీటర్ల సింగిల్ రోడ్డును డబుల్ రోడ్‌గా విస్తరించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో రూ.15 కోట్లు విడుదల చేశారు. దమ్మపేట నుంచి బొగ్గంరాజులు గుంపు వరకు చేపట్టిన ఈ రోడ్డు పనులు మధ్యలో అప్పారావుపేటలోని నూతన పామాయిల్ ఫ్యాక్టరీ వరకు విస్తరణ చేశారు. గెలలు తీసుకువచ్చే వాహనాలకు మంచి వెసులుబాటు కలిగింది.



అప్పారావుపేట రహదారి

లోకల్ వాయిస్

చర్యలు తీసుకోవాలి



గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రధానంగా వెంకటేశ్వరస్వామి దేవస్థానం పరిసరాల్లో చెత్తచెదారంతో నిండిపోయింది. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. గ్రామంలో జ్వరాలు ప్రబలే ప్రమాదముంది. అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి.

– డి.వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డిపల్లి

న్యూస్‌బాక్స్

మంత్రి తుమ్మలకు పరామర్శ



మంత్రిని కలిసిన బీసీ నాయకులు

అశ్వారావుపేట: అనారోగ్యానికి గురై కోలుకుంటున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేట టీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కలిసి పరామర్శించారు. మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో లింగిశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, తాళం సూరి తదితరులున్నారు.

ఇళ్ల మంజూరు పట్ల హర్షం

చంద్రుగొండ: మండలంలోని రావికంపాడు గ్రామానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయడం పట్ల టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భూపతి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు అబ్బాస్‌అలీ, గాలం రమేష్, బాణోత్ రంగా పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు పూజలు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయం, గోగులపుడి అటవీ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాల్లో ఆదివారం భక్తులు పూజలు చేశారు. ఉదయం నుంచే భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ఆలయాలకు చేరుకొని అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.



వెండితెర



తెలుగు

జయజానకినాయక: వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30;
ఫిదా: శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30.
వాసుకి: శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30.
నేనేరాజు నేనేమంత్రి: సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30;
గౌతంనంద: శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వైశాఖం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,



ఇదిగో సూచిక..

తికమక లేదిక..

అశ్వారావుపేట రింగ్ సెంటర్ నుంచి భద్రాచలం, రాజమండ్రి వెళ్లేందుకు సూచిక బోర్డులు లేకపోవడంతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. రాత్రి వేళల్లో ఎవరిని అడగాలో తెలియక రాజమండ్రి వైపు వెళ్లే వాహనాలు భద్రాచలం వైపు, భద్రాచలం వైపు వెళ్లే వాహనాలు రాజమండ్రి వైపు వెళ్లి తిరిగి రావడానికి నానా అవస్థలు పడుతున్నారు. దీన్ని గమనించిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు, పేరాయిగూడెం ఎంపీటీసీ కొల్లి రవికిరణ్ ఆదివారం బోర్డును ఏర్పాటు చేశారు.
- అశ్వారావుపేట

అశ్వారావుపేట రింగ్ సెంటర్ లో సూచిక బోర్డును ఏర్పాటు చేస్తున్న ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

క్లుప్తంగా..

తెగిపడిన విద్యుత్ తీగ

చంద్రుగొండ: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో జాతీయ రహదారిపై ఆదివారం విద్యుత్ తీగ తెగిపడింది. షార్ట్ సర్క్యూట్‌తో తీగ తెగిపడినట్లు శాఖ సిబ్బంది చెబుతున్నారు. తెగిపడినప్పుడు తీగలో విద్యుత్ సరఫరా జరుగుతోందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న సిబ్బంది రెండు గంటల తరువాత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ట్రాక్టర్ బోల్తా

అశ్వారావుపేటరూరల్: అదుపుతప్పి ఓ ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలో జరిగింది. అశ్వారావుపేట నుంచి వడ్డెర రంగాపురం వెళ్తున్న ట్రాక్టర్ ఆసుపాక గ్రామానికి సమీపంలో మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా పడిపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్, కూలీకు స్వల్ప గాయాలయ్యాయి.

కోతులు బాబోయ్..



కోతులు తరిమే పనిలో పడ్డ గ్రామస్తులు

ములకలపల్లి: మండల పరిధిలోని సుబ్బనపల్లి గ్రామంలో మూడు నెలలుగా కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. అడవిలో ఉండాల్సిన కోతులు ఆహారం దొరకక గ్రామంలో సంచరిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విసుగు చెందిన గ్రామస్తులు ఆదివారం పనులు మానుకుని కర్రలతో కోతులను తరిమే పనిలో పడ్డారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉత్సాహంగా.. ఉత్సవాలు



వైఎస్ విగ్రహం సెంటర్‌లో నిమజ్జనానికి వెళ్తున్న చిన్నారులు

దమ్మపేట: మండలంలోని అన్ని మారుమూల గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. స్థానిక వైఎస్ విగ్రహం సెంటర్, పెద్దబజార్ సెంటర్లలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా సెంటర్లలో నిర్వాహకులు రాత్రుల సమయాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరిస్తున్నాయి. మండల పరిధిలోని మందలపల్లిలో రాష్ట్రీయ రహదారి పక్కన ప్రెస్‌క్లబ్ పాత కార్యాలయం వద్ద గణపతి ఉత్సవాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.

25 గణపతి విగ్రహాల నిమజ్జనం

దమ్మపేటతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను మేళతాళాలతో, రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా ఆయా గ్రామాల్లోని చెరవులకు నిమజ్జనానికి తరలించారు. ఎస్ఐ జలకం ప్రవీణ్‌కుమార్ పూర్తి పర్యవేక్షణలో గణపతి విగ్రహాల నిమజ్జనం చేశారు. దమ్మపేట పట్టణంలో ఆరు విగ్రహాలతో పాటు, ఆదివారం మండల వ్యాప్తంగా 25 గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

లడ్డు వేలం: మండల పరిధిలోని ముష్టిబండ శివారు శాయనరావుపాలెంలోని రామాలయం వద్ద గణపతి లడ్డూను ఆదివారం వేలం నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన వేలంపాటలో అదే గ్రామానికి చెందిన నందమూరి కిరణ్‌కుమార్ రూ 22,200కు లడ్డును స్వంతం చేసుకున్నాడు. కుడుములను బండి వీర్రాజు రూ 5, 300కు వేలంలో దక్కించుకున్నాడు. అనంతరం డప్పు నృత్యాలతో విగ్రహాన్ని అక్కడ చెరువులో నిమజ్జనం చేశారు.

మేళ తాళాలతో నిమజ్జనం



పూజలు చేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఊట్లపల్లి, నల్లబాడు, నారాయణపురం, నారాయణపురం కాలనీ, దబ్బతోగు, తాటి నాగులగుంపు, తిరుమలకుంట కాలనీతోపాటు పలు గ్రామాల్లో ఆదివారం వినాయక విగ్రహాలను ఆదివారం మేళతాళాలతో ఊరేగింపుగా చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నారాయణపురం, నారాయణపురం కాలనీ, నల్లబాడు గ్రామాల్లో అన్నదానం చేశారు. నారాయణపురంలో ఎంపీడీఓ దీవి శ్రీలలిత, సర్పంచ్ తొడెం నాగేశ్వరరావు, ఎంపీటీసీ చిన్నంశెట్టి పల్లవి పూజలు చేశారు.

ప్రత్యేక పూజలు



తిప్పనపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల సన్నిధిలో మూడో రోజు ఆదివారం పూజలు కొనసాగాయి. తిప్పనపల్లి గ్రామంలోని గణనాథుడి సన్నిధిలో జరిగిన పూజా కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: పంటలు-సస్యరక్షణ

గొర్రెపాటి అనూష
వ్యవసాయశాఖాధికారిణి, అన్నపురెడ్డిపల్లి



ప్రశ్న: మండలంలో ప్రధానంగా సేద్యం చేస్తున్న పంటలు ఏవి ?

జవాబు: వరిసేద్యం ఎక్కువగా ఉంది. పత్తితోపాటు అపరాల పంటలు సమానంగా సేద్యంలో ఉన్నాయి.

ప్రశ్న: మొత్తం ఎన్ని ఎకరాల ఎకరాల విస్తీర్ణంలో పంటల సేద్యం జరుగుతుంది ?

జవాబు: 13 వేల ఎకరాల్లో పంటల సేద్యం జరుగుతుంది. అయితే అందులో 7 వేల ఎకరాల్లో వరి పంట సేద్యమౌతుంది. పత్తి, మిర్చి ఇతర అపరాల పంటలున్నాయి.

ప్రశ్న: రైతులకు మీరిస్తున్న సూచనలు ఏమిటి ?

జవాబు: రసాయనక ఎరువుల వాడకం పూర్తిగా తగ్గించమని సూచిస్తున్నాం. సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: యంత్రీకరణ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించార ?

జవాబు: ప్రభుత్వం రాయితీలపై అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను వినియోగించుకోవాల్సిందిగా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులు సైతం స్పందిస్తున్నారు.

కొనసాగుతున్న నవరాత్రులు

ములకలపల్లి: మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు అంత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. వాడవాడల్లో లంభోదరుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద చిన్నారు నృత్యాలు, పెద్దల కోలాటాలు అలరిస్తున్నాయి. దీనికి తోడుగా మండపాల వద్ద అలంకరణలు, విద్యుత్ దీపాలతో ఎంతో అందంగా దర్శనమిస్తున్నాయి.



రామాంజనేయపురంలో పూజలు

నిమజ్జనాలు షురూ..

అశ్వారావుపేట: వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాలను మూడో రోజు ఆదివారం నుంచే నిమజ్జనాలు చేస్తున్నారు. స్థానిక కెమిలాయిడ్స్‌లో కొలువుదీరిన మట్టి వినాయకుడిని భారీ ఊరేగింపుతో ప్రసాదాలు పంపిణీ చేసి, ఫ్యాక్టరీ వెనుకనున్న చెరువులో నిమజ్జనం చేశారు.





భద్రాచలం: పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న బ్రెష్ స్కూల్(దివ్యాంగుల పాఠశాల)కు వెళ్లేందుకు సరైన దారి లేదు. దివ్యాంగులు చదువుకునే ఈ పాఠశాలపై అధికారుల చిన్నచూపు తగదు. అధికారులు స్పందించి వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలి.

పంపిన వారు: ప్రసాద్, శాంతి నగర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

ఇదేమి లెక్క..!

- రూ. 2 కోట్ల పనులపై అభ్యంతరాలు
- పొంతన లేని సమాధానంతో ప్రజాప్రతినిధుల అసహనం
- భద్రాద్రి మండల పరిషత్‌లో ముసలం



మండల పరిషత్ కార్యాలయం

భద్రాచలం:

మండల పరిషత్ నిధుల ఖర్చుపై పెద్ద ఎత్తున దుమారమవుతుంది. అధికారుల తీరుపై స్వయంగా ఎంపీటీసీ సభ్యులే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీఓ తీరును వ్యతిరేకిస్తూ ఎంపీపీతో పాటు, పలువురు ఎంపీటీసీ సభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటకీ ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు లేవు. నిధుల ఖర్చు వ్యవహారంపై ఎంపీటీసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎంపీడీఓ ఇచ్చిన నివేదిక ఇక్కడ లోపాలను ఎత్తి చూపుతుంది. పొంతన లేని సమాధానాలను ఇచ్చి తమను తీవ్రంగా అవమానించారని గిరిజన ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. ఇదేమి లెక్క అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారుల అక్షింతలతో..

గత నెలలో జరిగిన పాలక మండలి సమావేశంలో తీవ్ర నిరసన వ్యక్తం చేసిన ఎంపీటీసీ సభ్యులు, నిధుల లెక్క కావాలంటూ ఎంపీడీఓకు లేఖ ఇచ్చారు. దీనిపై తాత్సారం చేయడంతో ఎంపీటీసీ సభ్యులు నేరుగా జెడ్పీ అధికారులను కలిసి, ఇక్కడి అధికారులపై ఫిర్యాదు చేశారు. మండల పరిషత్ పంచాయతీ జెడ్పీకి చేరటంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నతాధికారులు ఇక్కడి అధికారులను తీవ్రంగా మందలించినట్లుగా తెలిసింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎంపీటీసీల అడిగిన ప్రశ్నలకు తాజాగా ఎంపీడీఓ రమాదేవి సమాధానం ఇస్తూ నిధుల ఖర్చుపై నివేదిక అందజేశారు.

పొంతనలేని సమాధానాలు..

ఎంపీటీసీ సభ్యులకు అందజేసిన నివేదిక అంతా గందరగోళంగా ఉంది. పాలక మండలి ఏర్పాటు నాటి నుంచి బడ్జెట్ ఎంత ఉందనే ప్రశ్నకు బదులుగా 2105 జులై 3 నుంచి పాలక మండలి ఏర్పాటు కాగా సాధారణ నిధులు రూ.2,19,,11,585లు అందుబాటులో ఉన్నట్లుగా పేర్కొన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న బడ్జెట్ ఎంత అనే ప్రశ్నకు గానూ 2017 జులై 26కు ట్రెజరరీ నివేదికల ప్రకారం రూ.86,39,451లు నిల్వ ఉన్నాయన్నారు. ర్మాణం మేరకు ఒక సారి రూ.78.10 లక్షలతో 27 పనులు, రెండో దఫాగా 55 పనులకు గానూ రూ.1.14 కోట్లు కేటాయించినట్లుగా పేర్కొన్నారు. అలాగే సభ్యులు తీర్మాణం లేకుండా ఎంత మేర నిధులు డ్రా చేశారనే అడిగితే ఎటువంటి నిధులు డ్రా చేయలేదని సమాధానం ఇచ్చారని ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అభ్యంతరాలెన్నో..

రెండు దఫాలుగా అభివృద్ధి పనులకు తీర్మాణాలు చేసినప్పటికీ, పాలక మండలి ఆమోదం లేకుండానే ఎంపీడీఓ అధికారులు కొన్ని పనులు చేశారని ఎంపీటీసీ సభ్యుల తెలిపారు. మొదటి దఫాగా రూ.73 లక్షలకు తీర్మాణం చేస్తే, రూ.78.10 లక్షలు పనులకు చూపించారని, అదే విధంగా రెండో దఫాగా రూ.97 లక్షలకు పాలక మండలి తీర్మాణం చేస్తే, 1.14 కోట్లుకు పెంచడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తొలివిడతగా చేసిన పనుల్లో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి పాత మార్కెట్ వై జంక్షన్ వరకు మురుగు కాల్వ నిర్మాణానికి రూ.3 లక్షలతో ప్రతిపాదనలు చేశారు. ఈ పనులు ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. అయితే ఎటువంటి తీర్మాణం లేకుండానే ఈ నిధులు తీసుకెళ్లి వేరే చోట ప్రతిపాదనలు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి మార్కెట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.3.25 లక్షలతో ప్రతిపాదనలు చేశారు. దీనికి రూ.3.23 లక్షల బిల్లు చేశారు. అయితే ఇదే పనికి మళ్లీ రూ. 47 వేలతో ప్రతిపాదనలు చేసి, రూ.46 వేలు చెల్లించినట్లుగా నివేదికల్లో పొందిపరిచారు. ఇటువంటి అనేక అభ్యంతరాలు ఎంపీటీసీ సభ్యుల నుంచి వస్తున్నాయి. పాలక మండలి తీర్మాణాలు, ఈ మేరకు చేసిన అభివృద్ధి పనులు, వాటికి చెల్లించిన ఖర్చులు వంటి వాటిపై సమగ్ర విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. కానీ ఉన్నతాధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ దీనిపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి వాసులు కోరుతున్నారు.

న్యూస్‌బాక్స్

విద్యా హక్కు చట్టానికి తూట్లు

భద్రాచలంటౌన్: విద్యా హక్కు చట్టానికి ప్రైవేట్ విద్యాసంస్థలు తూట్లు పోడుస్తాన్నాయని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్‌రాజ్ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజన్సీలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ఉండగా, ఏ పాఠశాలలో ఈ నిబంధన అమలు కావడం లేదన్నారు. ఈ విషయంపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపి, బసవరాజు, ప్రసాద్, జయరాజ్, దిలీప్, సాగర్ పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలి

భద్రాచలంటౌన్: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలోని మొదటి లైన్‌లో చప్టా కుంగిపోయిందని, తక్షణమే దానిని బాగు చేయించాలని భద్రాచలం రెవెన్యూ డివిజన్ ప్రజా పరిరక్షణ హక్కుల సమితి గౌరవ అధ్యక్షుడు మారెడ్డి శివాజీ తెలిపారు. ఆదివారం వెంకటేశ్వరకాలనీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నోసార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఎవరూ స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి అధికారులు కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాగబాబు, రఘు, సమ్మక్క, శ్రీకాంత్‌రెడ్డి, డీ లక్ష్మీ, కే రవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల విభజనతో ఆదివాసీలకు అన్యాయం జరిగింది

భద్రాచలంటౌన్: జిల్లాల విభజనతో ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సోయం కామరాజు అన్నారు. ఆదివారం స్థానిక భగవాన్ దాస్ కాలనీలో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1950లో రాష్ట్రపతి చేత గుర్తించబడిన 9 ఆదివాసీ తెగలకు మాత్రమే ఏజన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలన్నారు. కానీ ఆర్టికల్ 342 ప్రకారం అర్హులు కానీ లంబాడీలకు ఏజన్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని దీని వలన ఆదివాసీల జీవన భృతి, అభివృద్ధి పైన ప్రభావం పడుతుందన్నారు. ఆర్టికల్ 342కు విరుద్ధంగా ఏజన్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే తహసీల్దార్లపై క్రిమినల్ చర్యలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ కోర్టును ఆశ్రయించబోతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలోఈసాల సురేష్, తాటి వెంకటేశ్వర్లు,కారం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాజీ లేని పోరాటాలు కొనసాగిస్తాం..

భద్రాచలంటౌన్: జీఓ 54 రద్దు కోసం రాజీ లేని పోరాటాలు చేస్తామని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సొంది వీరయ్య అన్నారు. ఆదివారం దీక్షలు 7వ రోజుకు చేరుకోవడంతో ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. స్వయం పాలనను గిరిజనుల హక్కుగా ప్రకటించినప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ మాత్రం రెండు దశాబ్దాలుగా స్వయంపాలనతో కొనసాగుతున్న ఎస్ఎంహచ్‌లను రద్దు చేస్తూ జీఓ 54ను రద్దు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జీవీఎస్‌పీ నిరసనకారులు జీఓ కాపీలను దహనం చేశారు. దీక్షా శిబిరంలో కణితి విజయకుమారి, చేబోతు కవిత, డబ్బుల దీప్తి, దినసరి మాధురి, కణితి గాయత్రి, గడ్డం వెంకన్నబాబు, రాజేష్, అశోక్, శరణ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలి




మాట్లాడుతున్న దామెర్ల రేవతి

భద్రాచలంటౌన్: ఆంధ్రాలో విలీనమైన ఐదు పంచాయతీలను భద్రాచలం మండలంలో కలపాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దామెర్ల రేవతి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో బహుజన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్షకు ఆమె సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపక పోతే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, అప్పటికి కూడా స్పందించకపోతే దశలవారీ ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రాల, జిల్లాల విభజన వల్ల భద్రాచలానికి తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆమె వాపోయారు. అనంతరం బీఎస్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏవీ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆవుల సుబ్బారావు, టీఆర్ఎస్ నాయకులు అరికెళ్ల తిరుపతిరావు, డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్మళ్ల రాజేష్, బాదం జగదీష్, పాల్‌రాజ్ పాల్గొన్నారు.



వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.

అర్జున్‌రెడ్డి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

వీఐపీ–2
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

'ఏపీఎస్సీ ఆరోపణలో వాస్తవం లేదు'

దుమ్ముగూడెం: మండలంలోని సింగవం, మారాయిగూడెం పంచాయతీలలో అక్ర మంగా భూములకు మార్పులు చేసి పట్టాలు ఇస్తామన్ని చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్ని మారాయిగూడెం వీఆర్వో పాపారావు ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు.ఆయా పంచాయతీలో ముడుపు లు తీసుకొని పట్టాలు మార్పులు చేస్తారని చేసిన ఆరోపణల్లో తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

చర్ల సంతలో తనిఖీలు

చర్ల: మండల కేంద్రంలో ఆదివారం జరిగిన వారపు సంతలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. సంతకు సరిహద్దు ఛతీస్‌గఢ్‌లోని సుకుమా, బీజాపూర్, దంతెవాడ జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి అధిక ఆదివాసీలు తరలిరాగా వారి మాటున మావో, సానుభూతిపరులు, మిలిటెంట్లు, మిలీషియా సభ్యులు రావచ్చునన్న అను మానంతో పోలీసులు ఈ తనిఖీలు నిర్వ హించారు. ఎస్సై సత్యనారాయణ ఆధ్వ ర్యంలో ఈ తనిఖీలలో సివిల్, స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

భద్రాచలంటౌన్: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ రాజు అన్నారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన భద్రాచలం, బూర్గంపాడు, దుమ్ముగూడెం మండల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేజీబీవీ టీచర్ల, ఉద్యోగుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నాను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని గతేడాది సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా వాటిని అమలు చేయడం లేద న్నారు.రెగ్యులర్ స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలి కానీ పని చేసిన కాలానికి మాత్రమే జీతం చెల్లిస్తున్నారని ఆయన వాపోయారు. ఈ సమస్యల పరిష్కా రానికి కేజీబీవీ ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలన్నారు.



హే.. గణేశా..!

భద్రాచలం: గోదావరి తీరంలో గణపతి విగ్రహాల నిమజ్జనం అప్పుడే మొదలైంది. అయితే ప్రస్తుతం ఇక్కడ నిమజ్జనం కోసమని ఎటువంటి ఏర్పాట్లు లేవు. దీంతో భక్తులు తీసుకొచ్చిన విగ్రహాలను నది ఒడ్డునే నీటిలో వేస్తున్నారు. ఇలా వేసిన విగ్రహాలు నిమజ్జనం కాకుండా ఒడ్డునే ఉండిపోతున్నాయి. ఇదిగో ఈ చిత్రమే ఇందుకు నిదర్శనం.

పర్ణశాల రామయ్యను దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే

పర్ణశాల: పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ కుటుంబసమేతంగా ఆదివారం పర్ణశాల రామయ్యను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అంతరాల యంలో అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జ్ సాయి బాబా పర్ణశాల యొక్క విశిష్టతను తెలిపారు. తరువాత ఆయన కుటీరం, నారచీరెల ప్రాంతాలను సందర్శించారు.



పర్ణశాలను సందర్శించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్

సంక్షిప్తంగా


స్వయం పాలనకు వ్యతిరేకం గిరిజన సంక్షేమ శాఖ

చర్ల: ప్రస్తుత ప్రభుత్వాలు ఆదివాసీల స్వయం పాలనకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయని ఆదివాసీల కోసం రూపొందించిన చట్టాలు అమ లుకు నోచుకోవడం లేదని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. ఆదివారం చర్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు కావొస్తున్నప్పటికీ ఆదివాసీ ప్రాంతాల లో నేటి విద్య, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించ బడటం లేదని ఆయన అన్నారు. ఈ సమావేశం లో నాయకులు శేఖర్, నాగరాజు, రాము, చొక్కా రావు, లీలా ప్రసాద్, సంతోష్ కుమార్, రాజశేఖర్, రాము పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

భద్రాచలంటౌన్: పట్టణంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకు న్నట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. శనివారం రాత్రి కొల్లుగూడెం ర్యాంపు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా పట్టణంలోని ఐటీడీఏ రోడ్డు లో పెనుబల్లి కల్యాణ్, పెనుబల్లి సత్యనారాయణ చెందిన ఇసుక ట్రాక్టర్‌ను, కూనవరం రోడ్డులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద కొలురి బాలకృష్ణకు చెందిన ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఇసుకకు సంబంధించి ఎటువంటి అను మతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొ న్నారు.

వాట్సప్ చిత్రానికి స్పందన



సాక్షి ఎఫెక్ట్..

మురుగునీరు నిల్వ లేకుండా చేసిన దృశ్యం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని క్రాంతి ఐటీఐ సమీపంలోని గాంధీనగర్‌లో రోడ్డుపై నిలువ ఉన్న మురికినీరు 'సాక్షి'లో 24వ తేదీన వెలువడిన కథనానికి సర్పంచ్ భూక్యా శ్వేత తక్షణమే స్పందించి మురికినీరు వెళ్లడానికి మార్గాన్ని ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తక్షణమే సమస్య పట్ల స్పందించిన సర్పంచ్ శ్వేతకు కృతజ్ఞతలు తెలిపారు.

గణనాథుడికి పూలాభిషేకం



పూలాభిషేకం జరుపుకున్న గణనాథుడు

భద్రాచలం: పట్టణంలోని ఇందిరా మార్కెట్ ఏరియాలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఆదివారం పూలాభిషేకం నిర్వహించారు. నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇందిరా మార్కెట్ లో నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు. రోజుకో రీతిన ఇక్కడ వేడుక జరిపిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం పట్టణానికి చెందిన యశోద సునీత కుటుంబ సమేతంగా గణప య్యను దర్శించుకొని పూలతో అభిషేకం జరిపించారు. అనంతరం భక్తులకు ప్రసా దాలను పంపిణీ చేశారు.

ప్రసాదాల ధర పెంచటం సరైంది కాదు

భద్రాచలంఅర్బన్: శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానం సన్నిధిలో రామయ్య లడ్డూ ప్రసాదం ధరను పెంచటం సరైన నిర్ణయం కాదని భద్రాద్రి రెవెన్యూ డివిజన్ ప్రజా పరిరక్షణ హక్కుల సమితి గౌరవ అధ్యక్ష, కార్యదర్శులు మారెడ్డి శివాజీ, పిలకా రాము అన్నారు. ఆదివారం పాత మార్కెట్‌లోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ విజయవాడ దుర్గమ్మ ప్రసా దాలు తక్కువ ధరకే లభిస్తున్నాయని, ఇక్కడ మాత్రమే పెంచ టం దారుణమన్నారు. ఇప్పటికే సీతమ్మ వారి సూత్రాలు మాయం, రామయ్య మూల విరాట్ ఫొటోలు వాట్సప్‌లో రావడం, రశీదు బుక్ మాయమై ప్రత్యక్షమవ్వడం వంటి సంఘ టనలు చోటు చేసుకోవడంతో భద్రాద్రి ప్రతిష్ఠ దెబ్బతిన్నదన్నారు. రామయ్య భూములపై శ్రద్ధ తీసు కొని ఆక్రమణలకు గురికాకుండా కౌలు సక్రమంగా వసూలు చేసి రామయ్యకు ఆదాయాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, నిర్మాలానందం, కృష్ణ, నవీన్, రూప్సీ లక్ష్మీబాయి, సమ్మక్క, నీరజ తదితరులు పాల్గొన్నారు.



బురదమయంగా అంతర్గత రహదారి

కరకగూడెం: మండలపరిధిలోని భట్టుపల్లి పంచాయతీలో గల లక్ష్మీపురం గ్రామంలో అంతర్గత రహదారి బురదమయమై అధ్వానంగా తయారైంది. గ్రామస్తులు ఈ రహదారి గుండా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పంపినవారు...
లక్కా భాస్కర్,
లక్ష్మీపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

లంబోదరుడికి ప్రత్యేక పూజలు



మణుగూరు పట్టణంలో పూజలు చేస్తున్న భక్తులు

మణుగూరురూరల్: మండలంలోని పలుప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండపాల్లో భక్తులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండపాల వద్ద ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి సెక్యూరిటీ, అంబేడ్కర్ సెంటర్‌లోని ఆటోడ్రైవర్స్, దుకాణదారులు, మణుగూరు ఫొటోగ్రాఫర్స్ ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు.



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



గణేష్‌ను ఊరేగిస్తున్న దృశ్యం

ఘనంగా వినాయక నిమజ్జనం

గుండాల: మూడు రోజుల పాటు నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు చేసి బొజ్జ గణపయ్యను గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులు భక్తి శ్రద్ధలతో ఆదివారం స్థానిక మల్లన్న వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విగ్రహంతో భారీ ఊరేగింపు చేశారు. డోలీల చప్పుళ్లతో నృత్యాలు చేశారు. రంగులు చల్లుకుంటూ, టపాసులు కాల్చారు. కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ గురుకులంలో...

మణుగూరుటౌన్: స్థానిక ఆదర్శనగర్ లోగల మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలకు పూజలు చేసి ఆదివారం నిమజ్జనం చేశారు. పాఠశాలలో 207మంది విద్యార్థులు దాదాపు వంద మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో భక్తిభావాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

ఉత్సవాల్లో... ఉట్టికొట్టిన భక్తులు

శ్రీవిజయ విఘ్నేశ్వరస్వామి పంచమ రాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం బాపనకుంటలో కమిటీ ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.మోహన్‌రావు, పి.నాగరాజు, శివశంకర్, కృష్ణంరాజు, టి.నాగరాజు, పి.నగేష్, సాయికుమార్, కె.లక్ష్మణ్, కృష్ణ, సీహెచ్ సతీష్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

నివాస భవనాల వివరాల సేకరణ



సర్వే చేస్తున్న పంచాయతీ అధికారులు

ఆళ్లపల్లి: గ్రామ పంచాయతీల్లోని నివాసాలను గుర్తించి, ఆయా వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తామని అనంతోగు సర్పంచ్ ఈసం చంద్రయ్య అన్నారు. ఆదివారం అనంతోగు పంచాయతీ గ్రామాల్లో నివాస గృహాల సర్వే చేపట్టారు. ఆయన మాట్లాడుతూ... ఇంటి పన్నుల నిమిత్తం ఆయా వివరాలను ఆన్‌లైన్లో చేర్చుతామన్నారు.

అర్ధరాత్రి.. అష్టకష్టాలు..

పురిటి నొప్పులతోనే వాగు దాటిన గర్భిణి

గుండాల: పురిటి నొప్పులతో బాధ పడుతున్న ఓ మహిళ వాగు దాటి అష్టకష్టాలతో గుండాల ప్రభుత్వాసుపత్రికి చేరింది. 108 వాగు దాటలేని పరిస్థితుల్లో ఆటోలోనే మహిళను వాగు దాటించారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని సాయనపల్లి పంచాయతీ పరిధిలోని ఘణాపురం గ్రామానికి చెందిన కల్తి సుమలత మూడవ కాన్పు కావడంతో సాయనపల్లి తన పుట్టింటికి వచ్చింది. ఆదివారం రాత్రి పురిటి నొప్పులతో భాదపడుతున్న ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. సాయనపల్లి నుంచి వాహనాలు లేకపోవడంతో గుండాల 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. కాగా మధ్యలో ఉన్న ఏడుమెళికల వాగు దాటలేక 108 వాగు ఒడ్డునే ఆగింది. దీంతో చేసేది లేక గుండాలకు చెందిన ఓ ఆటోను సాయనపల్లి రప్పించారు. ఆటోలోనే ఆమెను వాగు దాటించి అంబులెన్స్ ఎక్కించారు. అప్పటికే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో హుటాహుటిన అంబులెన్స్ ఎక్కించి గుండాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రాత్రి 11 గంటలకు ఆసుపత్రికి చేరుకున్న ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

యాదవ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా మునికోటి

మణుగూరురూరల్: అఖిల భారత యాదవ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా మునికోటి ప్రమీలను ఎంపిక చేశారు. ఆదివారం పెద్దమ్మగుడి వద్ద జరిగిన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఆమెను ఎన్నుకున్నారు. ప్రమీల మాట్లాడుతూ.. యాదవుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన మచ్చా శ్రీనివాస్, మల్లిబాబు, పరమేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివాసీలకు అన్యాయం



మాట్లాడుతున్న కోటి

మణుగూరుటౌన్: సింగరేణి బ్యాక్‌లాగ్ ఉద్యోగాల్లో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకుంటామని తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు అల్లెం కోటి అన్నారు. ఆదివారం విద్యార్థులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు వందశాతం ఆదివాసీలకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాజ్యాంగంలోని 342 ఆర్టికల్‌లోని జీఓ నెంబర్ 3 ప్రకారం ఏడవ తరగతి ఉత్తీర్ణులైన ఆదివాసీలందరికీ అన్ని డిపార్టుమెంట్లలో ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. సమావేశంలో ఏఎస్‌యూ పోలెబోయిన రాజు, జి.అశోక్, పి.శ్రీకాంత్, ఎం.పవన్, ఎస్.వెంకన్న, రామ్మూర్తి, భద్రమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



అర్జున్ రెడ్డి : శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్ (బండారుగూడెం), శివం (సారపాక) బూర్గంపాడు,
ఆనందో్బ్రహ్మ: సీతారామ థియేటర్

అ'ధర'హో...



సారపాక సంతలో విక్రయిస్తున్న పండ్లు

బూర్గంపాడు: సీజనల్‌గా వచ్చే పండ్లు తినాలని వైద్యులు చెబుతుంటారు. కానీ ప్రస్తుతం సామాన్యుడు పండ్లు కొనే పరిస్థితి లేదు. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో రోగులకు పండ్లు కొనేందుకు కూడా సామాన్యులు సాహసించలేకపోతున్నారు. ఎప్పుడూ సామాన్యుడికి అందుబాటులో ఉండే అరటిపళ్ల ధర కూడా ఆకాశాన్నంటుతోంది. ఆదివారం సారపాక సంతలో డజన్ అరటిపళ్ల ధర రూ.40, యాపిల్ ఒక్కటి రూ.30, దానిమ్మ ఒక్కటి రూ.20, ద్రాక్ష పావుకేజీ రూ.25 పలికింది. చివరికి జామకాయలు కూడా పదిరూపాయలకు రెండే ఇస్తున్నారు.

Zone Guide

30,31 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు

అశ్వాపురం: మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 30, 31 తేదీల్లో మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం కే.భూలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ -14, 17 బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడుతాయన్నారు. 30న బాలికలకు, 31న బాలురకు పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు.

తూతూమంత్రంగా 'మిషన్' పనులు



తూము నిర్మాణాన్ని చూపుతున్న రైతులు

కరకగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ పథకంలో భాగంగా కరకగూడెం మండలంలో సమత్‌భట్టుపల్లి పంచాయతీ కార్నవల్లి చెరువులో మిషన్ కాకతీయ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించలేదని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. సుమారు రూ.86లక్షల నిధులతో పనులు చేశామని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప నాణ్యత పాటించలేదని చెప్పారు. కాంట్రాక్టర్ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లే నాణ్యత లోపించిందని రైతులు ఆరోపిస్తున్నారు. తూము నిర్మాణంలో నాణ్యత లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో రైతులు చందా హరికృష్ణ, రాంబాబు, కొమరం సత్యనారాయణ, రేగా సత్యనారాయణ, కృష్ణారావు, లాలయ్య తదితరులు ఉన్నారు.

108 వాహనం కేటాయించాలి

పినపాక: ఏజెన్సీ మండలమైన పినపాకకు ప్రత్యేకంగా 108 వాహనం కేటాయించాలని సీపీఐ మండల కార్యదర్శి పత్తిపాటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం జానంపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మండల వ్యాప్తంగా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా సుమారు 77 గ్రామాలు ఉన్నాయి. కానీ అత్యవసర వైద్యం అందక ప్రాణాలు పోతున్నాయన్నారు. మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారిపై, ఏడూళ్లబయ్యారం -తాడ్వాయి రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, మారుమూల గ్రామాల్లో తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందాలంటే ప్రత్యేక వాహనం ఉండాలన్నారు. మణుగూరు నుంచి పినపాక, కరకగూడెం మండలాలకు అత్యవసర సమయాల్లో 108 వాహనం రావడానికి ఆలస్యం అవుతోందని, అధికారులు, పాలకులు గమనించి ఇప్పటికైనా ఏజెన్సీ మండలానికి ప్రత్యేకంగా 108 వాహనం కేటాయించాలన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు మనోహరాచారి, తోగోటి కుమార్, కె.శ్రీనివాసరెడ్డి, రాములు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు

- 14వ ఆర్థిక సంఘం నిధుల మంజూరు
- 13 గ్రామపంచాయతీలకు రూ.89 లక్షలు
- విద్యుత్ బిల్లులకే రూ.26 లక్షలు చెల్లింపు

అశ్వాపురం: 2017-18 సంవత్సరానికి గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసింది. జనాభా ప్రాతిపదికన పంచాయతీలకు నిధులు కేటాయించారు. మండలంలోని 13 గ్రామపంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.89,29,079 మంజూరయ్యాయి. వీటిల్లో 30 శాతం విద్యుత్ బిల్లులకు, మిగిలినవి వీధిలైట్లు, సిబ్బంది వేతనాలు, పంచాయతీ నిర్వహణ, అభివృద్ధి పనులు నిధులు ఖర్చు చేయనున్నారు. నిధులు మంజూరైనా వాటిలో 30 శాతం విద్యుత్ బిల్లులకు చెల్లించాలని నిబంధన ఉండటంతో సర్పంచ్‌లు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. 13 గ్రామపంచాయతీల్లో విద్యుత్ బిల్లులకు రూ.26,78,718 చెల్లించనున్నారు. ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసేలోపు మళ్లీ నిధులు మంజూరయ్యే పరిస్థితులు లేకపోవడంతో ఈ నిధులను జాగ్రత్తగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సర్పంచ్‌లు, పాలకవర్గాలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.



అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయం

గ్రామపంచాయతీల వారీగా మంజూరైన నిధులు

గ్రామపంచాయతీ	మంజూరైన నిధులు	విద్యుత్ బిల్లులకు చెల్లింపు
నెల్లిపాక	561242	168372
అశ్వాపురం	2701717	810515
గొందిగూడెం	687506	206251
తుమ్మలచెరువు	713837	214151
గొల్లగూడెం	640650	192195
జగ్గారం	427307	128192
మొండికుంట	514593	154377
మల్లెలమడుగు	669261	200778
ఆనందాపురం	234283	70284
ఆమెర్ద	377755	113326
మిట్టగూడెం	551912	165573
అమ్మగారిపల్లి	434356	130306
చింతిర్యాల	414660	124398
మొత్తం	89,29,079	26,78,718

పంచాయతీల అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తాం....



మంజూరైన 14వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, సిబ్బంది వేతనాలకు ఖర్చు చేయనున్నాం. ఆయా పంచాయతీల అభివృద్ధికి నిధులు వాడుకునేలా చర్యలు చేపడుతున్నాం.

– కే.ఈదయ్య, ఈఓఆర్డీ అశ్వాపురం

అందరికీ మంచినీరు అందించండి

మణుగూరుటౌన్: మున్సిపాలిటీకి రూ.25కోట్లతో మంజూరైన మంచినీటి పథకం నేటివరకు అమలుకు నోచుకోలేదని కాంగ్రెస్‌పార్టీ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పోశం నర్సింహారావు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో మున్సిపాలిటీ ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.25కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇంతవరకు మంచినీటి సరఫరా పథకం అమలు కాలేదన్నారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యేకు సరైన అవగాహన లేకపోవడం వలన మున్సిపాలిటీ పరిధిలోని సగం వార్డులకు మంచినీటి పైపులైను నిర్మాణానికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి అన్ని ప్రాంతాలకు మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల, పట్టణ అధ్యక్షుడు ఈరెల్లి సత్యనారాయణ, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, డేగల రమణ, ముద్దంగుల కృష్ణ, తూపూడి శ్రీనివాస్, ఆవుల నర్సింహారావు, ఎస్కే బాబ్‌జాని, వి.వెంకటరావు పాల్గొన్నారు.

వీధిదీపాల ఏర్పాటెప్పుడో..?

ఇబ్బందులు పడుతున్న ప్రజలు
పట్టించుకోని పాలకులు



మినీట్యాంక్ బండ్‌పై వీధిలైట్లు లేని దృశ్యం

మణుగూరుటౌన్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మినీట్యాంక్‌బండ్ ఏరియాలో వీధిదీపాలు వెలగకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మినీట్యాంక్ బండ్ నిర్మాణం కోసం గత సంవత్సరం పనుల్లో విద్యుత్ లైన్ దెబ్బతిని వీధిదీపాలు ధ్వంసం అయ్యాయి. అప్పటి నుంచి నేటి వరకు ఈ ప్రాంతంలో రాత్రి అయితే అంధకారంలోనే ఉంటోంది. ఈ సమస్యపై పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులకు గోడు విన్నవించుకున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ప్రయాణికులు, స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు సరిగా లేకపోవడం, మరోవైపు చెరువు ఉండడంతో భయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలాటీ అధికారులు స్పందించి చెరువు కట్టపై వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | ఆగస్టు | 28 | 2017
మన ఇల్లెందు





పట్టణంలోని రైల్వే బ్రిడ్జి సెంటర్‌లో సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫ్యూజ్ బాక్స్ ప్రమాదభరితంగా మారింది. దీనికి డోర్ బిగించలేదు.

పంపినవారు: సలీం, రైల్వే బ్రిడ్జి సెంటర్, ఇల్లెందు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

ఆడేదెలా..?!

ఇల్లెందుఅర్బన్:

క్రీడామైదానం అదుబాటులో లేక క్రీడాకారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. పట్టణ పరిధిలో 40 వేల జనాభా ఉండగా వీరిలో సుమారు 200 మందికిపైగా జిల్లా,రాష్ట్ర,జాతీయస్థాయి క్రీడా కారులు ఉన్నారు. మినీస్టేడియం లేకపోవడంతో వేరే గత్యంతరం లేక అరకొర వసతులు కలిగిన సింగరేణి గ్రౌండ్‌లో నిత్యం తర్ఫీదు పొందుతున్నారు. ఇల్లెందు నుంచి ఎంతో మంది క్రికెట్, పుట్‌బాల్,పరుగు, వాలీబాల్ క్రీడల్లో జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు ఉన్నారు. పట్టణం లో 24 ఏరియాలోని సింగరేణి రన్స్‌గోల్స్‌స్టేడియం తప్ప ఎక్కడ కూడ ఆటస్థలం లేదు. దీంతో క్రీడాకారులు చాలా నిరుత్సాహప డుతున్నారు. సింగరేణి ఆటస్థ లంలోనూ అరకొర వసతులు ఉండగా ఏమిచేయలేని స్థితిలో క్రీడాకారులు అక్కడే ప్రాక్టీస్ చేస్తూ పోటీల్లో పాల్గొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న హాయంలో ఇల్లెందులో మినీ స్టేడియంకు నిధులు మంజూరయ్యాయి. అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మినీస్టే డియం కోసం శంకుస్థాపన కూడ చేశారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత ఇప్పటి వరకు ఆ మినీస్టేడియం శంకుస్థా పన శిలాఫలకంకే పరమిత మైంది. మినీ స్టేడియం ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తే మెరుగైన క్రీడా కారులు ఎందరో బయటకొచ్చే అవకాశమున్నా ఈ దిశగా ఎవరూ ప్రయత్నించడం లేదు. మినీ స్టేడియం నిర్మించాలని పలుమార్లు స్థానిక క్రీడాకారులు విన్నవించినా అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మినీ స్టేడియం నిర్మాణానికి పూనుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు.



సింగరేణి గ్రౌండ్



మినీ స్టేడియం శిలాఫలకం

న్యూస్‌బాక్స్

ఓపెన్ ఇంటర్ ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

ఇల్లెందుఅర్బన్: ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి వచ్చే నెల 5వ తేదీలోగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాలు నిండిన వారు చేరవచ్చని పేర్కొన్నారు. 99635 14758, 83745 98899 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.



ఇల్లెందుఅర్బన్: శాకాంబరి అలంకరణలో గణపతి



ఇల్లెందుఅర్బన్: స్టేషన్ బస్తీలో మట్టి వినాయక విగ్రహం

గణపయ్యకు పూజలు చేస్తున్న పిన్నలు, పెద్దలు



ఇల్లెందుఅర్బన్: ఆంబజార్‌లోని 14 అడుగుల గణపతి





వెండితెర



తెలుగు

అర్జున్ రెడ్డి : శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

ఆనందో[బ్రహ్మ : కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

జయ జానకి నాయక : లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.

మూతపడిన 'ముసాఫిర్' షాపింగ్ కాంప్లెక్స్

- పన్నుల చెల్లింపులో జాప్యం
- నోటీసులు జారీ చేసిన మున్సిపాల్టీ

ఇల్లెందు:

ఇల్లెందు పట్టణ నడి బోడ్డున గల ముసాఫిర్‌ఖానా షాపింగ్ కాంప్లెక్సు మూత పడింది. మున్సిపాల్టీకి పన్ను బకాయితో నోటీసులు జారీ అయ్యాయి. పన్ను చెల్లించే వరకు షాపులు తెరిచేది లేదని మున్సిపాల్టీ హుకుం జారీ చేసింది. దీంతో గత నాలుగు రోజులుగా కాంప్లెక్సు మూత పడింది... ముసాఫిర్‌ఖానాలో 11 షాపులు ఉన్నాయి. వీటికి సుమారు రూ. 6 లక్షల వరకు మున్సిపాల్టీకి ఆస్తి పన్ను చెల్లించాలి.. గత కొంత కాలంగా ఆస్తి పన్ను చెల్లింపు వివాధంగా మారింది. వక్ఫ్ బోర్డు చెల్లించాలని షాపుల నిర్వాహకులు పట్టుపడుతుండగా, తమకు వక్ఫ్ బోర్డుతో సంబంధం లేదని షాపుల యజమానులే చెల్లించాలని మున్సిపాల్టీ పట్టుపట్టింది. ఈ క్రమంలో షాపు నిర్వాహకులు కోర్టును ఆశ్రయించారు. షాపుల వెనుక ఉన్న స్థలం, ఎల్‌ఐసీ కలిపి రూ. 3 లక్షలు, షాపుల యజమానులు రూ. 3 లక్షలు చెల్లించాలని సూచించటంతో పన్ను చెల్లించే వరకు షాపులు నడుపరాదని సూచించటంతో మూతపడ్డాయి. 11 షాపుల్లో సుమారు 8 షాపుల వరకు మూతపడి ఉండటంతో పాత బస్టాండ్ సెంటర్ కళతప్పింది.

కోతుల బెడద నివారించాలి

ఇల్లెందుఅర్బన్: సింగరేణి కార్మిక వాడల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో నడవాలంటేనే వారు భయపడుతున్నారు. ఏ మూల నుంచి వస్తుందో, మీద పడి దాడి చేస్తుందేమోనని భీతిల్లుతున్నారు. కోతుల బెడద తీవ్రంగా ఉందని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



కాల్వ కాదు...! రోడ్డే ఇలా..!!

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని ఆంబజార్ రైస్ మిల్లు సమీపంలో డ్రెయినేజీలు శిథిలావస్థకు చేరాయి. వర్షమొస్తే చాలు.. మురుగు నీరంతా రోడ్డుపై కాల్వలా పారుతోంది.

మండపాల వద్ద అన్నదానాలు



సింగరేణి సూపర్‌బజార్‌లో అన్నదానం



ఎల్బీఎస్ నగర్‌లో అన్నం వడ్డిస్తున్న మడత వెంకట్‌గౌడ్, కౌన్సిలర్లు

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు పట్టణంలోని ఎల్బీఎస్‌నగర్, సింగరేణి సూపర్‌బజార్,నంబర్ 2 బస్తీ ఏరియాల్లో వినాయకుడి మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కోఆప్షన్‌మెంబర్ మడత వెంకటగౌడ్, కౌన్సిలర్‌లు కమల్‌కోరి, మేకలమల్లేశ్‌యాదవ్, తులసీరాం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం నుంచే మండపాల్లో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 24 ఏరియా వైసీఓఏ క్లబ్‌లో జీఎం కందుకూరి లక్ష్మీ నారయణ దంపతులు పాల్గొన్నారు.

14 అడుగుల బొజ్జ గణపయ్య

పట్టణంలోని ఆంబజార్‌లో 14 అడుగుల బొజ్జ గణపయ్య విగ్రహాన్ని మండపంలో ప్రతిష్ఠించారు. ఇల్లెందులోనే అతి పెద్ద విగ్రహం ఇదే ఈ విగ్రహం ఖర్చు రూ 50వేలకుపైగా ఉంది.ఆదివారం మున్సిపల్ కోఆప్షన్‌మెంబర్ మడత వెంకటగౌడ్ పూజలో పాల్గొన్నారు.

పట్టణంలోని రైల్వేబ్రిడ్జి సెంటర్‌లో ఆదివారం గణపయ్యను వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. భక్తి శ్రద్ధలతో పూజించారు.విగ్రహం భక్తులను ఎంతో ఆకట్టుకుంది.

పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ స్టేషన్‌బస్తీలోని యువకులు మట్టి విగ్రహం నెలకొల్పారు. విశేష పూజలు చేస్తున్నారు.

వినాయక వేడుకల్లో సీఐ దంపతులు

టేకులపల్లి: మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. టేకులపల్లిలో సీఐ దోమల రమేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతి పూజ చేశారు. బాల బాలికలు సరస్వతి పూజలో పాల్గొని ఆశీర్వాదం పొందారు.



టేకులపల్లి: పూజలు చేస్తున్న సీఐ దంపతులు



టేకులపల్లి: సరస్వతి పూజ చేస్తున్న చిన్నారులు

సింగరేణి వైద్యశాలలో 'స్వచ్ఛ పక్వాడ'

ఇల్లెందుఅర్బన్: సింగరేణి వైద్యశాలలో ఆదివారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. వైద్యశాల పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపర్చారు. ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనమంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లెల సుబ్బారావు, అధికారులు రామకృష్ణ, నెరేళ్ల, శ్రీహరి, సింగరేణి సేవాసమితి కోఆర్డినేటర్ సత్యనారాయణ పాసి తదితరులు పాల్గొన్నారు.



స్త్రీ నిధి రుణాల గ్రేడింగ్ పూర్తి

ఇల్లెందురూరల్:

మండలంలోని అన్ని గ్రామా సమాఖ్య సంఘాలకు 2017-18 ఆర్థిక సంవత్సరంగాను గ్రేడింగ్ పూర్తైనట్లు ఇల్లెందు స్త్రీ నిధి ఏపీఎమ్ కె.దుర్గరావు తెలిపారు. ఆయన 'సాక్షి 'తో మాట్లాడుతూ.. మండలానికి చెందిన 92 గ్రామ సమాఖ్య సంఘాలకు గ్రేడింగ్ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలోనే మండలాలవారీగా గ్రామ సమాఖ్యలకు గ్రేడింగ్ చేయనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం ఇల్లెందు మండలం నటరాజ గ్రామ సమాఖ్య 'బీ' గ్రేడ్‌లో ఉందన్నారు. దానిని 'ఏ' గ్రేడ్‌కు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ గ్రేడింగ్‌లో మండలంలోని 31 గ్రామ సమాఖ్యలు 'ఏ' గ్రేడ్, 24 గ్రామ సమాఖ్యలు 'బీ' గ్రేడ్, 23 గ్రామ సమాఖ్యలు 'సీ' గ్రేడ్, 10 గ్రామ సమాఖ్యలు 'డీ' గ్రేడ్, నాలుగు గ్రామ సమాఖ్యలు 'ఈ' గ్రేడ్ సాధించినట్టు వివరించారు. గ్రేడింగ్‌లో గ్రామ సమాఖ్యల పుస్తక నిర్వహణ, సమావేశాలు, పొదుపు నిర్వహణ, రుణ చెల్లింపులు మొదలగు అంశాలు పరిశీలించినట్టు చెప్పారు. ఇప్పటివరకు 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను సమాఖ్య సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.8కోట్లకుగాను రూ.4.58 కోట్లు, స్త్రీ నిధి ద్వారా రూ.3.90కోట్లకుగాను రూ.4.10కోట్లు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణం తీసుకున్న సభ్యులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, తిరిగి సకాలంలో చెల్లించి మరల రుణం పొందాలని కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణం కోసం బ్యాంక్ లింకేజీ ద్వారా వ్యక్తిగత రుణం కింద రూ.5000 నుంచి రూ.10,000 వరకు మంజూరు చేయనున్నట్టు చెప్పారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మరుగదొడ్లకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి రానున్న రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులవుతారని చెప్పారు.

కోతుల కోసం వేట

టేకులపల్లి:

మండలంలోని బేతంపూడి పంచాయతీ వెంకట్యాతండాలో కోతులు బీభత్సం సృష్టిస్తుండటంతో జనం నానా తంటాలు పడ్డారు. ఈనెల 8న దారావత్ కిరణ్ ఇంట్లో సామాన్లు, తినుబండారాలను చెల్లాచెదురు చేసి బీభత్సం సృష్టించి ఇంటి ముందు ఆడుకుంటున్న రెండేళ్ళ పాప మధుప్రియపై పడి దాడి చేసిన ఘటన తెలిసిందే. విసుగు చెందిన గ్రామస్తులు పంచాయతీ అధికారిపై ఒత్తిడి పెంచారు. దీంతో స్పందించిన కార్యదర్శి ముత్యాలరావు ఆధ్వర్యంలో రెండు వారాల క్రితమే కిన్నెరసాని నుంచి కోతులను పట్టుకునేందుకు ప్రత్యేక బోనుతో కూడిన వ్యాన్‌ను తెప్పించారు. ప్రయత్నం విఫలం అయింది. దీంతో విసుగు చెందిన గ్రామస్తులు రెండు రోజుల క్రితమే నెల్లూరుకు చెందిన దినారి శివయ్య బృందంను పిలిపించారు. ఒక్కో కోతికి నాలుగువందల రూపాయల చొప్పున ఇచ్చేలా మాట్లాడారు. వెంకట్యాతండా స్టేజీలో కోతులను పట్టుకునేందుకు బోను ఏర్పాటు చేశారు. అయితే కోతులను పట్టుకునేందుకు అయ్యే ఖర్చులో సగం గ్రామ పంచాయతీ భరిస్తుందని కార్యదర్శి ముత్యాలరావు తెలిపారు. కోతుల బెడదను తప్పించేందుకు సాగుతున్న యత్నాలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.